17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
అనంతపురం | శ్రీ సత్యసాయి
గురువారం | 07 మార్చి 2024 | పేజీలు 13




# నిజం గెలవాలి

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :**

నిజం గెలవాలి కార్యక్రమంలోకళ్యాణదుర్గం నియోజకవర్గంలో పర్యటించిన నారా భువనేశ్వరి అపూర్వ స్వాగతం పలికిన కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు. చంద్రబాబు అక్రమ అరెస్ట్ తేట్టుకోలేక గుండె ఆగిపోయినా కుటుంబాలను పరామర్శించిన నారా భువనేశ్వరి. ముందుగా కళ్యాణదుర్గం మండలం,ఎం. కొండాపురం గ్రామంలో మృతి చెందిన కార్యకర్త నారాయణప్ప కుటుంబాన్ని పరామర్శించి,ఆయన చిత్ర పటానికి నివాళులు అర్పించి,మూడు లక్షల చెక్కు అందజేశారు, వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు,తరువాత ముద్దినాయనపల్లి గ్రామంలో మృతి చెందిన తలారి శ్రీరాములు కుటుంబాన్ని పరామర్శించి,ఆర్థిక సహాయం అందజేసి,అండగా ఉంటామని తెలియజేసారు, అనంతరం,ఎం. కొత్తూరు గ్రామంలో పోతన్న కుటుంబాన్ని పరామర్శించి నివాళులు అర్పించి ఆర్థిక సహాయం అందజేశారు.



# రైతన్నలకు భరోసా

**రైతులకు రూ.251.2 కోట్ల ఇన్పుట్ సబ్సిడీ మంజూరు**

**జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:**

తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హించి అన్నదాతకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఏ సీజన్లో జరిగిన పంట నష్టానికి ఆ సీజన్ ముగిసేలో గానే పరిహారం అందించడంలో భాగం గా రైతన్నలకు ఇన్పుట్ సబ్సిడీని బటన్ నొక్కి నేరుగా జమ చేసే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

03

## సరిహద్దు ప్రాంతాల్లో
# నిఘా ఏర్పాటు చేయాలి

- **ఎన్నికల దృష్ట్యా అక్రమ నగదు, మద్యం, డ్రగ్స్, ఆయుధాలు, వస్తువులు, లోహాలు మొదలైన వాటి అంతర్రాష్ట్ర తరలింపుపై కఠిన నిఘా ఉండాలి**
- **ఇంటర్ స్టేట్ బోర్డర్ ఆఫీసర్ల గూగుల్ మీట్ లో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**



**అనంతపురం బ్యూరో, మేజర్న్యూస్:**

సాధారణ ఎన్నికలు-2024 నేపథ్యంలో ఇంటర్ స్టేట్ అధికారుల మధ్య సమన్వయం ఉండాలని, అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం సార్వత్రిక ఎన్నికలు-2024 నేపథ్యంలో అంతర్రాష్ట్ర (సరిహద్దు ప్రాంతాలు) సమస్యలకు సంబంధించి కర్ణాటక ప్రధాన ఎన్నికల అధికారి ద్వారా ఇంటర్-స్టేట్ బోర్డర్ ఆఫీసర్ల సమావేశం గూగుల్ మీట్ ద్వారా నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్ నుంచి ఈ గూగుల్ మీట్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్, తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అనంతపురం, బళ్లారి, తదితర ఆంధ్ర, కర్ణాటక సరిహద్దు జిల్లాల మధ్య ఇంటర్ స్టేట్ కనెక్టివిటీ అత్యంత ముఖ్యమైనదన్నారు. ఎన్నికల దృష్ట్యా అక్రమ నగదు, మద్యం, డ్రగ్స్, ఆయుధాలు, వస్తువులు, లోహాలు మొదలైన వాటి అంతర్రాష్ట్ర తరలింపుపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాల న్నారు. కర్ణాటక రాష్ట్రంలోని బళ్లారి, అనంతపురం జిల్లా సరిహద్దుల్లో నిఘా ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. సరిహద్దు ప్రాంతంలో అదనపు చెక్పోస్టులు/కాంపోజిట్ చెక్పోస్టులు/సర్ప్రైజ్ చెక్పోస్టుల ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. సరిహద్దు ప్రాంతంలో ఇబ్బంది కలిగించే వారిని, రౌడీ షీటర్లను గుర్తించి

మిగతా 03 ››



# గెలిపించండి..

**అభివృద్ధి వైపు అడుగులు వేద్దాం - జేసి**

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని బుధవారం జెసి ప్రభాకర్ రెడ్డి తాడిపత్రి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జెసి అస్మిత్ రెడ్డి ప్రచారం జోరుగా సాగించారు. ప్రతి ఇంటింటికి తిరుగుతూ అమ్మ బాగున్నారా ఆరోగ్యం ఎలా ఉంది అంటూ ఈసారి గెలిపించండి. అభివృద్ధి వైపు అడుగులు వేద్దాం అంటూ జేసి అస్మిత్ రెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. రాఘవేంద్ర కాలనీ అయ్యప్పస్వామి కాలనీ తెలుగు దేశం కొట్టాలిలో ప్రచారం జోరుగా సాగించారు. తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామని ప్రస్తుతం ఇది అభివృద్ధి కాదని దోపిడీకి మూలమని ఆయన అన్నారు. ప్రజలను నిలువుగా దోచుకుంటున్నారని అస్మిత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, తాంధ్ర విక్రమ్, త్రిపురం నీలకంఠ, చరణ్, నారాయణస్వామి, ఏపీ ఫైబర్ నెట్వర్క్ ఇంచార్జ్ అలవకుండా చందు రాజశేఖర్ నాయుడు, గడియాల ఆది వెలిగిండ్ల ఆదినారాయణ, రాష్ట్ర వడ్డెర్ల సంఘం అధ్యక్షుడు బొట్టు శేఖర్, దేరంగుల మధురాజు, పెయింటర్ విజయ్, పట్టణ కార్యదర్శి పోలా రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అనంత వైద్య కళాశాల
# వైద్యుల కృషి అభినందనీయం

**వైద్య విద్యార్థులు పరిశోధనలపై దృష్టి సారించాలి**

**డాక్టర్ వై యస్ ఆర్ ఆరోగ్యవర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ కోరుకొండ బాబ్జీ**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆచార్య ఎస్ మాణిక్యరావు, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో వైద్యులతో వైస్ ఛాన్సర్ ముఖాముఖి కార్యక్రమాన్ని వైద్య కళాశాలలోని సమావేశంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ వైయస్సార్ ఆరోగ్య విశ్వవిద్యాలయ ఉపకులపతి డాక్టర్ కోరుకొండ బాబ్జి మాట్లాడుతూ వైద్య విద్యార్థులు, వైద్య ఉపాధ్యాయులు, పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు, సూపర్ స్పెషాలిటీ వైద్యులు పరిశోధనలపై దృష్టి సారించి, వైద్య విధానంలో నూతన చికిత్స పద్ధతులపై, శస్త్ర చికిత్సలపై



ఎప్పటికప్పుడు పరిజ్ఞానాన్ని పెంపొందించు కుంటేనే ప్రజల ఆరోగ్యాన్ని మనం కాపాడగల మని ఆ దిశగా విద్యాబోధన ను చేయాలని తెలిపారు. సెంట్రల్ హాల్ పక్కనే ఉన్న హాల్ ను ఆధునిక వసతులతో సెమినార్ హాలును నూతనంగా ఆధునీకరించగా దానిని వైస్ ఛాన్సర్ డాక్టర్ బాబ్జి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం వైద్యులతో మాట్లాడుతూ వైద్యులు ఉత్తమ వైద్య బోధన చేయాలని తద్వారా భావి వైద్యులు దేశ నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషిస్తారు అన్నారు.

మిగతా 02 ››

## దౌర్జన్యాలు చేసి
# ప్రజలను భయపెడతారా?

**మోసాలు, దోపిడీలు ఎవరు చేశారో.. ఎన్నికల్లో ప్రజలు చెబుతారు**

## ఇష్టారాజ్యంగా దౌర్జన్యాలు చేసి బుకాయిస్తారా?

- **సిద్ధం సభకు జనాన్ని ఎలా తరలించారో.. అందరికీ తెలుసు**
- **ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి.. మాజీ మంత్రి పరిటాల సునీత కౌంటర్**
- **వైసీపీ నుంచి టిడిపిలోకి కొనసాగుతున్న వలసలు**
- **టిడిపిలోకి రావాలనుకున్నవారు ధైర్యంగా రండి.. పరిటాల సునీత పిలుపు**




**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :**

ప్రజల్ని ఎవరు మాయమాటలతో మోసం చేశారో..ఎవరు దోపిడీలు చేశారో ఎన్నికల్లో ప్రజలే ఓటు ద్వారా చెబుతారని ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డికి మాజీ మంత్రి పరిటాల సునీత కౌంటర్ ఇచ్చారు. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడారు. ముందుగా చెన్నేకొత్తపల్లి మండలం కనుముక్కల గ్రామా నికి చెందిన 10కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. వైకాపా నాయకులైన బెస్త వెంకటేష్, దాసరి అదెప్ప, తలారి నేలకోటప్ప, తలారి లక్ష్మీనారాయణ, దాసరి అశోక్, మంతి నరసింహులు, శ్రీనివాసులు, మంతి గిరిజమ్మ, కిష్టప్ప తదితరులు పార్టీలోకి చేరిన వారిలో ఉన్నారు. వారందరికీ పరిటాల సునీత కండువా లు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి వల్ల ఎంతో మంది

మిగతా 04 ››

## అన్నదానానికి దండు శ్రీనివాసులు రూ. 20వేలు విరాళం



**శింగనమల మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి ఉత్సవంలో భాగంగా శింగనమల చిన్న కాలువ వీధిలో భవాని శంకర ఆలయంలో అన్నదాన కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులకు దండు శ్రీనివాసులు రూ. 20,000 రూపాయలు విరాళం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా దండు శ్రీనివాసులు మాట్లాడుతూ భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి పర్వదినాన్ని జరుపుకోవాలని ఆ పరమశివుని ఆశీస్సులు శింగనమల మండల ప్రజలకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి గంగాధర్ ,మాజీ ఎంపీటీసీ కుళ్ళాయప్ప, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ, టియన్ యస్ యఫ్ రాష్ట్ర కార్యనిర్వహకార్యదర్శి బండి పరుశురాం, బిసి సెల్ పార్లమెంటు అధికార ప్రతినిధి బండి పరుశురాం, శింగనమలనియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, తెలుగు యువత మండల అధ్యక్షులు కాయల సురేష్ యాదవ్, వాణిజ్య విభాగం దేరంగుల శంకరయ్య,మైనారిటీ సెల్ పార్లమెంట్ కార్యనిర్వహకార్యదర్శి మహ్మద్ గౌస్, తెలుగురైతు పార్లమెంట్ కార్యనిర్వహకార్యదర్శి నాగేశ్వర రెడ్డి, దాసరి వెంకటరమణ, రాజబాబు, జడేజా ,డి.నాగేంద్ర, డీలర్ నల్లప్ప, నరసింహ, రంగస్వామి,తరిమెల గ్రామ కమిటీ అధ్యక్షులు కుమార్, సూర్యనారాయణ, విజయ్ కుమార్ వీరాంజనేయులు, సుధాకర్ నాయుడు, సునీల్ రామదాసు, తదితరులు పాల్గొన్నారు.

## గార్లదిన్నె మండలం రైతులకు ఇన్పుట్ సబ్సిడీ మంజూరు

**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** మండలం లోని ఖరీఫ్ – 2023 సంవత్సరం లో వర్షాభావ ,కరువు దెబ్బతిన్న వేరుశనగ, కంది మరియు ఆముదం పంటలకు పంట నష్ట పరిహారాన్ని (ఇన్ పుట్ సబ్సిడీ) ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విడుదల చేసారు. ఖరీఫ్ – 2023 సీజన్ లో మన మండలం లోని పంట వేసి నష్ట పోయిన ఏకరములు, వేరుశనగ – 2460, కంది – 1355, ఆముదం – 2030, ఇతర పంటలు ( పత్తి, జొన్న, ఉలవ, పెసలు– 551 ఎకరాస్, మొత్తం 6396 ఎకరాల గాను 2577 మంది రైతులుకు గాను 3,20,29,524 రూపాయల నష్ట పరిహారాన్ని బుధవారం ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి విడుదల చేసారు అన్ని మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ తెలిపారు.

## ధ్వజస్తంభం ప్రతిష్టకు భారీగా తరలిరండి

**- మాజీ కౌన్సిలర్ ఉప్పర రామాంజనేయులు**



**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో ఏడో వార్డు నందు ఆవయ ఆంజనేయస్వామి దేవాలయం కట్టినప్పుడు ఆ దేవాలయం ధ్వజస్తంభం కోసం గుడి కమిటీ సభ్యులు ఉప్పర రామాంజనేయులు సంప్రదించగా వెంటనే స్పందించి మీకు నా వంతు సహాయంగా ధ్వజస్తంభం ఉన్నందున ప్రజలకు రావాలని పిలుపునిచ్చారు. ధ్వజస్తంభం ఏర్పాటు చేస్తానని చెప్పారు. మాటకు కట్టుబడి గురువారం ఎనిమిది గంటల నుండి 9 గంటల వరకు ధ్వజస్తంభన ప్రతిష్టకు భారీగా తరలిరావాలని తెలియజేశారు. వచ్చిన ప్రతి భక్తాదులకు ఇక్కడ అన్నదాన కార్యక్రమం కూడా చేపట్టామని ఉప్పర రామాంజనేయులు పిలుపునిచ్చారు.

## బెలుగుప్ప మండలంలో మోటర్ కేబుల్ వైర్లు చోరీ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నక్కలపల్లి, బెలుగుప్ప, బెలుగుప్ప తాండ తదితర గ్రామాల్లో బోరు బావులకు బిగించిన మోటార్లు స్టార్టర్లు బాక్స్ నుండి మోటార్కు విద్యుత్ సరఫరా చేసే కేబుల్ వైర్లను గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనాలు పాల్పడి కేబుల్ వైర్లు ఎత్తుకెళ్తున్నారని రాత్రి సమయాల్లోనే కేబుల్ వైర్లను దొంగతనాలు చేస్తూ రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నారని మండలానికి చెందిన రైతులు ఎస్సై శివాకు ఫిర్యాదు చేయడమైనది. ఈ సంఘటనపై విచారణ చేపట్టి మాకు న్యాయం చేయాలని ఎస్సై శివకు తెలపడం జరిగింది.

## గురుకుల పాఠశాలకు వాటర్ ప్లాంట్ అందించిన మెట్టు గోవిందరెడ్డి



**కనేకల్లు మేజర్ న్యూస్ :** కణేకల్ మండలం కణేకల్ క్రాసింగ్‌లో ఉన్న గురుకుల పాఠశాలలో తాగునీటి వసతి లేక విద్యార్థుల ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకొని, తక్షణ చర్యగా మూడు లక్షలతో వాటర్ ప్లాంట్‌ను గురుకుల పాఠశాలకు రాయదుర్గం వైసీపీ సమన్వయకర్త ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద్ రెడ్డి అందించారు. పాఠశాలలో నీళ్లు శుభ్రంగా లేకపోవడం వలన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. మెట్టు గోవిందరెడ్డి వాటర్ ప్యూరిఫైయర్ అందించిన వలన విద్యార్థులకు ఆరోగ్యపరంగా సమస్య లేకుండా ఉంటాయన్నారు. తమ సమస్యను త్వరగా పరిష్కరించడంతో పాటు శాశ్వతంగా సమస్య రాకుండా తమకు ఏర్పాటు చేసినందుకు విద్యార్థులు మరియు పాఠశాల సిబ్బంది కూడా మెట్టు గోవింద రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామస్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గ్రామస్థాయి నుంచి నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు వైద్యాధికారులు డాక్టర్ పావని, డాక్టర్ వెంకటేష్ నాయక్ తెలిపారు. బుధవారం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నరిమెట్ల గ్రామంలో రెండో దశ జగనన్న ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రజలు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారులు కోరారు. ఇందులో భాగంగా స్త్రీ వైద్య నిపుణురాలు ( గైనిక్ ) డాక్టర్ శైలజ, కంటి వైద్య నిపుణులు డాక్టర్ రాజేష్ నాయక్ పాల్గొని 421 మంది రోగులకు వైద్య సేవలు అందించారు. గ్రామ సర్పంచ్ యోగేంద్ర రెడ్డి వైద్య శిబిరాన్ని సందర్శించి బాధితులకు అందించే వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ



నిర్వాహకులు పోషకాహార ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. వైద్యులు సూచించిన మందులను బాధితులకు వైద్య ఆరోగ్య సిబ్బంది ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్. ఎండి షఫీ, సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఫార్మసిస్ట్ మంగమ్మ, సిహెచ్‌ఓలు భారతి, భవాని, నాదస్వరూప, హిమబిందు, హెబ్సిబా, పంచాయతీ కార్యదర్శి వశీకేరి మహేష్, ఏఎన్ఎం లు లలిత, సలీమా, చాముండేశ్వరి, హేమలత, సి.ఓ భగవాన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రావణి గెలుపు కోసం పని చేస్తాం



**శింగనమలమేజర్ న్యూస్ :** శింగనమల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సింగనమల తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బండారు శ్రావణి కి మద్దతుగా సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో నారా చంద్రబాబునాయుడు తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బండారు శ్రావణి ని ఖరారు చేయడం జరిగిందన్నారు. బండారు శ్రావణి ని గెలిపించడానికి పని చేయాలని నాయకులు కార్యకర్తలు చర్చించడం జరిగిందన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో సింగనమలలో తెలుగుదేశం పార్టీ జెండా నారా చంద్రబాబు నాయుడు కి గిఫ్టుగా ఇస్తామని దేశం పార్టీ గ్రామ కమిటీ నాయకులు మరియు కార్యకర్తలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేస్తామని వర్గ విభేదాలు పక్కన పెట్టి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గెలిపించడానికి పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అనంత వైద్య కళాశాల వైద్యులు కృషి అభినందనీయం

మొదటి పేజీ తరువాయి

అనంతరం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉమెన్స్ వింగ్ మరియు మెడికల్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమెన్స్ డే సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ ను అందించారు. అనంతరం పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులకు గంటపాటు శస్త్ర చికిత్సల లోని మెలుకువలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తర్ఫీదు ఇచ్చారు. అనంతరం ఎన్ఎస్ఎస్ స్మృతి వనంలో ప్రిన్సిపాల్, ఉమెన్ డాక్టర్స్, ఎన్ ఎస్ ఎస్ వైద్య విద్యార్థులు తో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లు ఆచార్య డాక్టర్ షారోన్ సోనియా, డాక్టర్ కే ఎల్ సుబ్రహ్మణ్యం, ఆచార్య డాక్టర్ నవీన్, ప్రొఫెసర్లు డాక్టర్ భాస్కర్, డాక్టర్ శంషాద్ బేగం, డాక్టర్ ఆత్మారామ్,డాక్టర్ శాంతి రెడ్డి, డాక్టర్ సుభాష్ చంద్రబోస్, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అర్ ఎం ఓ లు డాక్టర్ పద్మజ, డాక్టర్ హేమలత, ఐఎంఏ ఉమెన్స్ వింగ్ డాక్టర్లు డాక్టర్ కుసుమ, డాక్టర్ సుమన గోపీచంద్, డాక్టర్ విజయ్ కుమారి, డాక్టర్ నీలిమ చౌదరి,ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బూదిగుమ్మ శ్రీ హనుమంత రాయస్వామి హుండీ లెక్కింపు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బూదుగుమ్మలో వెలసిన శ్రీ హనుమంత రాయ స్వామి దేవస్థానము నందు హుండీ లెక్కింపు నిర్వహించగా రూ.1,29,919లు (ఒక లక్ష ఇరవై తొమ్మిది వేల తొమ్మిది వందల పంతొమ్మిది రూపాయలు ) శ్రీ వెంకటరమణ స్వామి దేవస్థానం నుండి లెక్కింపు నిర్వహించగా రూ.24,578ల ఆదాయము వచ్చింది. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి శోభారాణి, ఆలయ చైర్మన్ తిమ్మారెడ్డి, గోవింద రెడ్డి, ఆలయ అర్చకులు జ్ఞానేశ్వర్ ప్రవీణ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధుడిని ఆసుపత్రికి తరలించిన ఆపద్బాంధవ ట్రస్ట్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వయోభారంతో సొమ్మసిల్లి నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధుడిని ఆపద్బాంధవ ట్రస్టు సభ్యులు బుధవారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు చేయించి తమ మానవతను చాటుకున్నారు. ట్రస్టు సభ్యులు తెలిపిన వివరాల మేరకు పెయింట్ పనుల నిమిత్తం ఉపాధి కోసం ఉరవకొండకు వచ్చిన కర్ణాటక కు చెందిన రాజ ఉదయం నుంచి గవి మఠం ప్రాంగణం వద్ద కదల లేని స్థితిలో పడి ఉన్నారు. పరిస్థితిని గమనించిన స్థానికులు, షార్ట్ ఫిలిం యాక్టర్ రాజు విషయాన్ని స్థానిక ఆపద్బాంధవ ట్రస్టుకు అందజేశారు. సమాచారం అందుకున్న ఆపద్బాంధవ ట్రస్ట్ సభ్యులు వెంటనే స్పందించి అక్కడికి చేరుకొని వృద్ధున్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు వైద్య సేవలు అందించడంతో బాధితుడు కాసేపటికి కోలుకున్నారు. ఆయన నుంచి పూర్తి వివరాలు సేకరించి బంధువుల వద్దకు చేర్చడం, లేదా వృద్ధాశ్రమంలో ఆశ్రయాన్ని కల్పిస్తామని ఆపద్బాంధవ ట్రస్ట్ వ్యవస్థాపకులు వేల్పుల మురళి తెలిపారు.

## వైసీపీ నుండి టిడిపిలోకి చేరిక



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** రమనేపల్లి గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమానికి పయ్యావుల శ్రీనివాసులు మరియు ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ కుమారులు పయ్యావుల విజయ సింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా రమనేపల్లి గ్రామంలో వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన వారు పయోల కేశవ్ సోదరుడు శ్రీనివాసులు ఆధ్వర్యంలో టిడిపి పార్టీలో లోకి చేరడం జరిగింది. పార్టీలోకి చేరిన వారికి కండువాలు వేసి పార్టీలో చేర్చుకోవడం జరిగింది గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో సర్పంచ్ గెలుపొందిన రామాంజనేయులు ఆధ్వర్యంలో దాదాపు 20మందికి పైగా వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రామాంజనేయులు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి నుండి తెలుగుదేశం పార్టీలోకి చేరడానికి కారణం చంద్రబాబు నాయుడు విధి విధానాలు నచ్చడంతో తాము ఈ పార్టీలోకి చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం కార్యదర్శి మల్లికార్జున, జిల్లా నాయకులు పెద్ద తిప్పయ్య, తగ్గుపర్తి రాధాకృష్ణ, విరుపపల్లి రాధాకృష్ణ, ఆవులన్న సర్పంచ్ రామ్మోహన్ చౌదరి, నర్సాపురం మురళి, మండల కన్వీనర్ నర్సాపురం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గుంతకల్లు శాఖ గ్రంథాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి రమ గుంతకల్లు శాఖ గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి రమ రికార్డులు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం పోటీ పరీక్షలు జరుగుతున్నందున గ్రంథాలయంలోని పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలను వాళ్లకు అందుబాటులో ఉంచవలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు శాఖ గ్రంథాల అధికారి పి కమ్మన్న, సహ గ్రంథాల అధికారిని ఎమ్ హేమలత, సి రాము రికార్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

## యువగళం రథసారథి నారా లోకేష్‌ను అసభ్యకరంగా దూషించిన వ్యక్తి మాకొద్దు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ నందు తెలుగు యువత మరియు టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలదండలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ టీడీపీ లో చేరిన ఆలూరు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గారు గుంతకల్లు నుండి పోటీ చేస్తాననడం సిగ్గుచేటని నియోజకవర్గంలో పోటీ చేసి గెలుపొంది నీ సత్తా ఏంటో ప్రత్యర్థి అభ్యర్థికు నిరూపించలని, లేకుంటే నీకు డిపాజిట్లు రాకుండా ఓడిస్తామని, వైసీపీ పార్టీలో, పక్క జిల్లాలోని నియోజకవర్గంలో పనికి రాని చెత్త ఇక్కడ ఎలా పనికొస్తుందని మండిపడ్డారు. గుంతకల్లు టీడీపీ టికెట్ మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ గారికి ఇస్తే తప్ప గెలవదని, మొత్తం టీడీపీ క్యాడర్ జితేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో పని చేస్తామని, టీడీపీ అధిష్టానం ఐదు సంవత్సరాలు పార్టీ కోసం కష్టపడిన జితేంద్ర గౌడ్‌కి టికెట్ కేటాయించాలని, గెలిపించి బాబుకు కానుకగా అందిస్తానని పేర్కొన్నారు. పేకాట మాజీ మంత్రి వద్దు జితేంద్ర గౌడ్ ముద్దు, ఆలూరు లో పనికిరాని చెత్త గుంతకల్లులో పనికొస్తుందా, యువగళం రథసారథి నారా లోకేష్‌ను అసభ్యకరంగా దూషించిన మంత్రి మాకొద్దంటూ నినాదాలు చేశారు. చంద్రబాబు, నారా లోకేష్, జితేంద్ర గౌడ్ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం లో గుంతకల్లు నియోజకవర్గం తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్ మరియు టిడిపి నాయకులు, మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మరణించిన తలారి వన్నూరప్ప కుటుంబాన్ని పరామర్శించిన నారా భువనేశ్వరి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు అరెస్టు చేసి జైల్లో పెట్టడంతో ఈ వార్తను తట్టుకోలేక మరణించిన కుటుంబాలను ఆదుకోవడానికి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి నిజము గెలవాలి అనే పేరుతో మరణించిన వారి కుటుంబాలకు ప్రతి ఒక్కరికి మూడు లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించి వారి కుటుంబాన్ని పరామర్శిచారు. కనేకల్ మండల పరిధిలోని గోపులా పురం గ్రామం తలారి వన్నూరప్ప కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. మేడ తాళాలతో బాణా సంచా పేలుస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి అయిన నారా చంద్రబాబు నాయుడుని రాజకీయ కక్షతోనే దురుద్దేశంతో అక్రమ అరెస్టు చేసి జైల్లో పెట్టారన్నారు. కానీ నిజము నిప్పులాంటిది నిజమే గెలిచిందన్నారు. చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తానే ఆంధ్ర ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. పాతిక సంవత్సరాలు రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడును అక్రమ అరెస్టు చేసి జైల్లో ఉంచడం చాలా అన్యాయం అన్నారు. వైసీపీ నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎన్ని కుట్లు కుతంత్రాలు పడిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏ తప్పు చేయలేదు కాబట్టే కడిగిన ముత్యముల జైలు నుండి బయటికి వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు రాయదుర్గం అభ్యర్థి కాలువ శ్రీనివాసులు, కన్వీనర్ కలే కుర్తి లాలేప్ప, మాజీ ఉపసర్పంచ్ ఆనందరాజులు, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మరియప్ప, గోపాలపురం బసవరాజు, ఆది, చాంద్ భాషా, కవిట్ మాబు, షేక్ ముజ్జు, బీటి రమేష్, అనిల్, రైస్ మిల్ చంద్రశేఖర్ గుప్తా, రాయదుర్గం టౌన్ ప్రెసిడెంట్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## సరిహద్దు ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేయాలి

మొదటి పేజీ తరువాయి

నివారణ నిర్బంధ చట్టం ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటర్ స్టేట్ బోర్డర్ల పరిధిలో అక్రమ రవాణా జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. కర్ణాటకలోని సరిహద్దు జిల్లాల అధికారులు కూడా ఇందుకు సహకారం అందించాలన్నారు. సార్వత్రిక ఎన్నికలు సజావుగా, ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ గూగుల్ మీట్ లో కర్నూలు జిల్లా కలెక్టర్, ఎస్పీ, బళ్లారి జిల్లా డిప్యూటీ కమిషనర్, ఎస్పీ, తదితరులు పాల్గొన్నారు.

## బుదివర్తి గ్రామంలో వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బుదివర్తి గ్రామంలో బుధవారం వివాహ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు పార్టీ మండల కార్యదర్శి చిత్తప్ప, సోదరుడు మారెన్న కుమారుడు రాము, ఉష పెళ్లికి విశ్వేశ్వరరెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మచ్చన్న, సింగల్ విండో అధ్యక్షులు శివలింగప్ప, శ్రీరంగపురం, సర్పంచ్ సాహితీ రెడ్డి, నాయకులు మారుతి రెడ్డి, వెంకట్ రెడ్డి, నరసింహ, లింగప్ప, దేవప్పతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

## అనంతపురం పార్లమెంట్ రేసులో బీసీ నాయకుడు, వాల్మీకి సామాజిక వర్గానికీ చెందిన డాక్టర్ వాల్మీకి బిఎస్ కృష్ణారెడ్డి



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు టిడిపి రాష్ట్ర కమిటీ కార్యదర్శి బిఎస్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ 1991నుంచి టిడిపిలో సభ్యునిగా ఉంటూ పార్టీ అభ్యున్నతికి కృషి చేశానన్నారు. నా సేవలను గుర్తించిన అధిష్టానం వివిధ పదవులు ఇచ్చి ప్రోత్సహించింది. తెలుగు విద్యార్థి, తెలుగు యువత, తెలుదేశంపార్టీ, లీగల్ సెల్, టిడిపి తరఫున అనేక పదవులు పొంది, ప్రజాపోరాటాలలో పాలుపంచుకున్నాను. ప్రస్తుతం టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్నాను. అలాగే నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ జాతీయ కార్యదర్శిగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేయుచున్నాను. నేను సామాజిక సేవా కార్యక్రమాలలో కూడా చురుగ్గా ఉన్నాను. కరోనాలో చిక్కుకుపోయిన వారికి ఆహారం, నీరు, వసతులు కల్పించాను. నేను చేసిన సేవ లను గుర్తించి కెనెడా యూనివర్సిటీ వారు నాకు గౌరవ డాక్టరేటును ప్రదానం చేశారు. ముఖ్యంగా వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన నేను, ఈ అర్హతలతో రానున్న సార్వత్రిక ఎన్నికలలో అనంతపురం పార్లమెంట్ ఎంపీ స్థానానికి టీడీపీ తరఫున పోటీలో నిలవాలని భావిస్తున్నాను. అనంతపురం పార్లమెంట్ సెగ్మెంట్ నందు బీసీలు అత్యధికంగా ఉన్నారని, అలాగే వాల్మీకి సామజిక వర్గానికి చెందిన నేను ఈ మేరకు ఉనవకొండలో పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడును కలసి న్యాయవాద వృత్తిలో రాణిస్తూ అనేక ప్రజా సంక్షేమం కోసం కృషి చేసిన బీసీ, వాల్మీకి సామాజిక వర్గానికి, నేను బయోడేటను సిబిఎన్‌కు సమర్పించాను. పరిశీలించి త్వర లో పిలిపిస్తామని బాబు హామీ ఇచ్చారు. పార్టీ నావిషయంగా సానుభూతితో స్పందించి నాకు టికెట్ కేటాయిస్తుందని, మార్చ్ 10తేదీలోపు పిలుపు అందుతుందని భావిస్తున్నాను. పార్టీ అధిష్టానం నిర్ణయానికి కట్టుపడి ఉంటాను. కనుక అన్నీ సవ్యంగా జరిగితే వచ్చే నెలలో ఎన్నికల బరిలో ఉంటానని వాల్మీకి డాక్టర్ బీ ఎస్. కృష్ణారెడ్డి తెలియజేశారు. ముఖ్యంగా బీసీ సబ్ ప్లాన్ కమిటీ గురించి మాట్లాడుతూ ప్రభుత్వము వచ్చిన తర్వాత బీసీ డిక్లరేషన్ పాయింట్లు 1. బీసీలకు 50సంవత్సరాలకే పెన్షన్లు, పెన్షన్ నెలకు 4000 పెంపు, చిలకు రక్షణ కోసం ప్రత్యేక చట్టం, సామాజిక న్యాయ పరిశీలన కమిటీ ఏర్పాటు, స్థానిక సంస్థల 34 శాతం బీసీ రిజర్వేషన్ పునరుద్ధరణ, చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కోసం తీర్మానం, అన్ని సంస్థలు నామినేటెడ్ పదవులు 34 శాతం రిజర్వేషన్, బీసీల స్వయం ఉపాధి కోసం 10 వేల కోట్లు, 5000 కోట్లు ఆదరణ పరికరాలు, బీసీ జయహో కార్యక్రమం నందు బిసి డిక్లరేషన్ చంద్రబాబు నాయుడు బీసీలకు ఉపయోగపడే పథకాలు ఏర్పాటు చేయడం మహాద్భుతం అని అభివర్ణించారు.

## ఓటు హక్కు వినియోగంపై హై స్కూల్ విద్యార్థుల అవగాహన కార్యక్రమం



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** ఓటు హక్కు వినియోగంపై కళ్యాణదుర్గం నార్త్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళ్యాణదుర్గం పట్టణంలోని ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రాయల వెంకటేష్ ఆధ్వర్యంలో బుధవారం ఓటు హక్కు వినియోగం పై పౌరులలో అవగాహన కలగడానికి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరములు నిండిన ప్రతి పౌరులు ఓటు హక్కు వినియోగించుకుని నిజాయితీ పరులైన నాయకులను ఎన్నుకోవాలని ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకొని సమాజ శ్రేయస్సుకు సమాజాభివృద్ధికి దోహద పడేలా న్యాయబద్ధంగా ఆలోచించి సమాజ సేవకు పాటుపడే వారిని ఎంచుకొని తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యా యులు రాయల్ వెంకటేష్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ చల్లా కిరణ్ చౌదరి, ఉపాధ్యాయులు రాజేశ్వరి, మల్లారెడ్డి, ప్రవీణ్, శివన్న, నున్న వెంకటేశులు, రామచంద్రనాయక్, విద్యార్థి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతన్నలకు భరోసా

మొదటి పేజీ తరువాయి

అనంతపురం కలెక్టర్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్ పర్సన్ రామచంద్రారెడ్డి, సలహా మండలి సభ్యులు వన్నూరమ్మ, సుబ్బారెడ్డి, కాంతారెడ్డి, పెద్దిరెడ్డి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ ఉమాదేవి, రైతులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ - 2023లో వర్షభావ పరిస్థితుల కారణంగా 1,79,815 హెక్టార్లలో పంట నష్టపోయిన 1,69,970 మంది రైతులకు రూ.251.2 కోట్ల ఇన్పుట్ సబ్సిడీ మంజూరు కావడం జరిగిందన్నారు.. జిల్లాలో జూన్ నుంచి అక్టోబర్ మాసాలలో (ఖరీఫ్-2023) వర్షాభావ పరిస్థితుల కారణంగా పంటలు ఎండిపోవడం జరిగిందని, కేంద్ర మార్గదర్శకాలు అనుసరించి వర్షపాతం, పంట విస్తీర్ణం, ఉపగ్రహ ఆధారిత పంటల పరిస్థితి, జల ప్రవాహం, భూగర్భ జలాలు మరియు జలాశయాల స్థాయిల ఆధారంగా జిల్లాలో 28 మండలాలను కరువు మండలాల కింద ప్రకటించడం జరిగిందన్నారు. కరువు మండలాల్లో పంట నమోదు ఆధారంగా క్షేత్రస్థాయిలో గ్రామస్థాయి, మండల స్థాయి మరియు డివిజన్ స్థాయి బృందాలను ఏర్పాటు చేసి పంట నష్టం అంచనా వేయడం జరిగిందని, ఒక రైతుకు గరిష్టంగా 2 హెక్టార్ల వరకు నష్టపరిహారాన్ని నమోదు చేసి ప్రభుత్వానికి నివేదిక పంపించడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి పంట నష్టపోయిన రైతులకు భరోసా కల్పిస్తూ ఇన్పుట్ సబ్సిడీ విడుదల చేశారన్నారు. ప్రభుత్వం అందించిన ఇన్పుట్ సబ్సిడీని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం రైతులకు రూ.251.2 కోట్ల మెగా చెక్ ను జిల్లా కలెక్టర్, తదితరులు అందించారు.

## మనిషికి ఓటు వజ్రాయుధం లాంటిది



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రం లోని ఐసిడిఎస్ కార్యాలయంలో బుధవారం మహిళా ఓటర్లకు ఓటు ప్రాముఖ్యతపై తాడిపత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ అధికారి రాంభూపాల్ రెడ్డి ఓటు వినియోగంపై మహిళలకు అవగాహన కల్పించారు. ప్రతి మనిషికి ఓటు వజ్రాయుధం లాంటిదని వాటిని అమ్ముకోకూడదని నీతిగా నిజాయితీగా ఓటు వేసి మన సత్తా ఏదో చాటాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో మోహన్ వల్లి, ఏపిఎం చంద్రశేఖర్, ఎంఈఓ కాశప్ప, సీసీలు యానిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆకట్టుకున్న సైన్స్ కిడ్స్ ఉత్సవ్ : పాల్గొన్న తహసిల్దార్ హరినాథరావు, ఎంపీడీవో సుబ్బరాజు, ఎంఈఓ -1 మల్లారెడ్డి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థుల్లో ఆలోచనలకు పదును కలుగుతుందని తహసిల్దార్ హరినాథ రావు, ఎంపీడీఓ సుబ్బరాజు, ఎంఈఓ 1 మల్లారెడ్డి, పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన బెలుగుప్ప లోని సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని (సైన్స్ కిడ్స్ ఉత్సవ్ 2024 ) విద్యా వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మారెన్న ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ కిడ్స్ ఉత్సవ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహసిల్దార్ హరినాథరావు, ఎంపీడీవో సుబ్బరాజు, ఎంఈఓ 1 మల్లారెడ్డి, శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ కరస్పాండెంట్ శ్రీనివాసులు, రిటైర్డ్ టీచర్ నాగరాజు హాజరయ్యారు. అ విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని భారతదేశం గర్వించదగ్గ శాస్త్రవేత్తలుగా ఎదిగి నోబెల్ బహుమతి పొందాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు తయారుచేసిన లేయర్స్ ఆఫ్ ద ఎర్త్, చంద్రయాన్ 3, ఇస్రో సిటీ, హిస్టారికల్ ప్లేసెస్ ఆఫ్ ఇన్ ఏపీ, తదితర నమూనాలను పరిశీలించి విద్యార్థులను అభినందించారు. అనంతరం ఏపీఎం ఆంజనేయులు ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్, హై స్కూల్ విద్యార్థులు, శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ విద్యార్థులు సైన్స్ కిడ్స్ ఉత్సవ్ - విద్య వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం సంధ్య,శైలజ, రషీదా బేగం, అఖిల, మమత, గౌతమి, ఇందు, ఎర్రిస్వామి, నిత్య ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

**డాక్యుమెంట్స్ పోయినవి**

ఓంకార ఆచారి s/o రామచంద్ర చారి డి /నె.10/86 ఏటిగడ్డ పాలెం, తాడిపత్రి, అనంతపురం జిల్లా ఎస్. ఆర్. ఓ తాడిపత్రికి చెందిన డాక్యుమెంట్ నెంబర్2846/1995(ఎస్.వై. నం551-1) లోని ఒరిజినల్ రిజిస్టర్డ్ & లింక్ డాక్యుమెంట్‌ను మరో ఇల్లు మారుతుండగా అ సమయంలో పోగొట్టుకు పోయినాయి ఎవరిలైనా దొరికిన ఈ క్రింది నెంబర్ కు తెలియజేయండి cell no: 9666013503

### సత్య సాయి విమానాశ్రయంలో
# నారా లోకేష్‌కు ఘన స్వాగతం



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శంఖారావం యాత్రలో భాగంగా సత్య సాయి విమానాశ్రయం చేరుకున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. బుధవారం సాయంత్రం 6:15 గంటలకు నారా లోకేష్ ప్రత్యేక విమానం ద్వారా సత్యసాయి విమానాశ్రయం చేరుకున్నారు. ఆయనకు మాజీ మంత్రులు పల్లె రఘునాథ్ రెడ్డితో పాటు పరిటాల సునీత, సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షుడు పార్థసారథి, కదిరి టిడిపి సమన్వయకర్త కందికుంట వెంకటప్రసాద్, ధర్మవరం సమన్వయకర్త పరిటాల శ్రీరామ్ తదితరులు స్వాగతం పలికారు. గురువారం హిందూపురంలో ప్రారంభించే శంఖారావం యాత్రకు విచ్చేసిన నారా లోకేష్ సత్య సాయి విమానాశ్రయం నుంచి రహదారి మార్గం గుండా హిందూ పురం వెళ్లారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అంబికా లక్ష్మీనారాయణ, మహమ్మద్ రఫీ, సామకోటి ఆదినారాయణ, పుట్టపర్తి నియోజకవర్గం లోని ఆరు మండలాల కన్వీనర్ల తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా లోకేష్ విమానాశ్రయం కు వచ్చిన తెలుగుదేశం పార్టీ నాయకులను అందరిని ఆప్యాయంగా పలకరించారు.

# రాష్ట్ర ప్రజల కోసం పనిచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ రెడ్డి

**అనంతపురం, మేజర్ న్యూస్ :** వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసే సమయంలో దాకరా మహిళలకు ఆసరా చేయూత ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో సిరి స్థాయిగా నిలిచిపోయినటువంటి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో ఆసరా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో నిరంతరం ప్రజల కోసం పని చేస్తున్నటువంటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహిళల కోసం ప్రత్యేకంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ముందుకు నడిపిస్తున్నటువంటి ఏకైక ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఇంత అభివృద్ధి చేస్తుంటే మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లేనిపోని ఆరోపణలు చేసుకుంటూ ప్రజాపరిపాలని పక్కనపెట్టి ప్రశాంతంగా ఉన్న నియోజకవర్గాల్లో చిచ్చు పెడుతూ ముందుకు సాగటం ఎంతవరకు సభ మన్నారు ఎందుకంటే గుంతకల్లు నియోజకవర్గం గత 40సంవత్సరాల నుండి ఫ్యాక్షన్ కు గలాటాలకు దూరంగా ఉండి ప్రశాంతంగా ఉన్న నియోజకవర్గంలో జగన్మోహన్ రెడ్డి తీసేసిన చెత్తను తీసుకొని గతంలో ఆలూరు నియోజకవర్గంలో దంతాలు పేకాట రౌడీయిజం చేసుకున్న వ్యక్తిని గుంతకల్లు నియోజకవర్గం బరిలో దించే మన ప్రశాంతతను మనం పోగొట్టుకున్న వాళ్ళం ఎందుకంటే ఎప్పటికి ఈ నియోజకవర్గ ప్రశాంతంగా ఉంది వారు మన నియోజకవర్గంలోకి వస్తే మనం గుత్తలు బదులు అనేక బెదిరింపులు తీసుకొని వారు జేబుల్లోకి డబ్బులు ఇచ్చే కార్యక్రమం కూడా చేపడతారన్నారు. అందుకోసమే ఈ చంద్రబాబు అధికారం కోసం ఏవైనా పాకులాడటం లేనిపోని అబద్ధాలు చెప్పి రాష్ట్ర ప్రజలను పక్కదావ పట్టించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు ఒక్కసారి మీరు ఆలోచన చేసుకుంటే ఈ



నియోజకవర్గంలో ప్రశాంతంగా ఉండాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేసి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేస్తే మనమందరం ప్రశాంతంగా ఉంటామని తెలియజేశారు. ఏది ఏమైనా 2024 లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అయితే మరికొన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అందరికీ ఉపయోగపడతాది ఈ మాయలు మరాఠీ చంద్రబాబు గత రెండు రోజుల కిందట బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీలను మరోసారి మోసం చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు కార్యకర్తలు ఎవరు గుర్తుకురారు కానీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాత్రం అందరిని గుర్తించుకుని అధికారం వచ్చిన తర్వాత అందరినీ దూరం పెట్టడం అతనికి వెన్నతో పెట్టిన విద్య అని చంద్రబాబు నాయుడు పై నిప్పులు చేరి మనమందరం కలిసికట్టుల సైనికుల పనిచేసే 2024లో జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ పార్టీ సీనియర్ నాయకుడు జానకిరామిరెడ్డి, ఎంపీపీ మురళీమోహన్ రెడ్డి, గుంతకల్లు మున్సిపల్ వైస్ చైర్మన్ నైరుతి రెడ్డి, ప్రజా నాయకుడు కత్రిమల చెన్నకేశవరెడ్డి మధుసూదన్ రెడ్డి, కన్వీనర్లు జోజోడే కుమార్ నారాయణ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ఆవులు నాగేశ్వర్ రెడ్డి మరియు ఎంపీటీసీలు కౌన్సిలర్లు సర్పంచులు కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు పలు సంఘాలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలో నెట్టిన జగన్ రెడ్డి

### జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కోఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టారని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత విమర్శించారు. బుధవారం ఆమె మహిళలతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా 46వ రోజు అనంతపురం అర్బన్ నియోజకవర్గం లోని స్థానిక 49వ డివిజన్ లో పర్యటించి మహిళలతో మమేకమయ్యి స్థానిక సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రాన్ని జగన్ రెడ్డి ఆర్థిక సంక్షేభంలో నెట్టాడని రాష్ట్ర వార్షిక ఆదాయం కంటే వార్షిక అప్పులే ఎక్కువగా ఉన్నాయని ఉద్యోగ ఉపాధి కల్పనకూడా ఏమి లేదని దీనికి తోడు పేద ప్రజలను వైకాపా ప్రభుత్వం పట్టించుకోకుండా జగన్ రెడ్డి సామాజిక వర్గానికే కొమ్ము కాస్తు నామినేటెడ్ పదవులతో పాటు ప్రభుత్వ కాంట్రాక్ట్ లు వారికే కేటాయిస్తున్నారని జగన్ రెడ్డి సామాజిక సాధికారతను తుంగలో తొక్కరని బీసీ,ఎస్సీ,ఎస్టీ లకు సముచిత స్థానం జనసేన టీడీపీ పార్టీలే కల్పిస్తాయని కనుక అందరు ఉమ్మడి ప్రభుత్వ ఏర్పాటుకు మీ ఓటు వేసి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వీర మహిళలు జనసేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దౌర్జన్యాలు చేసి ప్రజలను భయపెడతారా?

మొదటి పేజీ తరువాయి

ఇబ్బంది పడుతున్నారని...వారంతా తెలుగుదేశం పార్టీ వైపు చూస్తున్నారన్నారు. కొంతమంది ధైర్యంగా పార్టీలోకి వస్తున్నారని కానీ ఇంకా కొంతమందిని బెదిరిస్తూ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరులు ఆపుతున్నారని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీలోకి వచ్చేవారు ఎవరైనా సరే ధైర్యంగా రావాలని వారికి మేము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఎన్నికలు ఎంతో దూరంలో లేవని ఎమ్మెల్యే సోదరులు ఇన్ని రోజులు చేసిన దౌర్జన్యాలు ఇకమీదట సాగవని ఆమె స్పష్టం చేశారు. మరోవైపు మంగళవారం ప్రకాష్ రెడ్డి చేసిన వ్యాఖ్యల మీద ఆమె తీవ్రంగా స్పందించారు. ఇసుక, మట్టి దోపిడీ చేసింది ఎవరో రాప్తాడు నియోజకవర్గ ప్రజలకు తెలుసన్నారు. జాకీ పరిశ్రమ మీ వలనే తెలంగాణకు పోయిందన్న విషయం నియోజకవర్గంలో ఎవరిని అడిగినా చెబుతామన్నారు. ఎన్నికల ముందు మీరు ఇచ్చిన హామీల్లో ఎన్ని నెరవేర్చారో సమాధానం చెప్పగలరా అని నిలదీశారు. మా ఐదేళ్ల పాలనలో, మీ ఐదేళ్ల పాలనలో ఏం జరిగిందన్నది ఏ గ్రామంలో అడిగినా చెబుతారన్నారు. ప్రకాష్ రెడ్డి తో పాటు ఆయన సోదరులు చేసిన దౌర్జన్యాలు దోపిడీల వలన ఎన్నో కుటుంబాలు ఇబ్బంది పడ్డాయన్నారు. నాలుగు జిల్లాల నుంచి, 4వేలకు పైగా బస్సుల్లో ప్రజల్ని భయపెట్టి బలవంతంగా తరలించి రాప్తాడులో సిద్ధం సభ నిర్వహించారని విమర్శలు చేశారు. వాపును చూసి బలుపు అనుకుంటే మీకే ప్రమాదం అని పరిటాల సునీత హెచ్చరించారు. ఎన్నికలు ఎంతో దూరం లేవని ఎవరి బలం ఏంటో ఫలితాల తర్వాత తెలుస్తుందన్నారు.



### రాష్ట్ర అభివృద్ధి కావాలంటే
# చంద్రబాబు రావాలి

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి కావాలంటే చంద్రబాబు రావాలిఅని కలిసికట్టుగా పని చేద్దాం జగన్ ప్రభుత్వాన్ని తరిమికొడదాం అంటూ మండల పరిధిలోని రమనేపల్లి గ్రామంలో బుధవారం బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ తనయుడు విజయసింహ హాజరయ్యారు. పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొని పయ్యావుల విజయ సింహ కు పూలమాల వేసి స్వాగతం పలికారు. అనంతరం టిడిపి నాయకులు జిల్లా నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, కన్వీనర్ ప్రసాద్ తగుపర్తి రాధాకృష్ణ, విరుపపల్లి రాధాకృష్ణ, సర్పంచ్ రాము కార్యకర్తలు ప్రజలు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకొని వచ్చేది టిడిపి ప్రభుత్వమేనని, అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి ఇంటింటికి గ్యాస్ సిలిండర్లు రైతులకు సంవత్సరానికి 20000 రూపాయలు, ప్రతి నిరుద్యోగ విద్యార్థికి 3000 రూపాయలు, ప్రతి ఇంటింటికి కులాయి వేయించి అనువిధాల ఆదుకుంటామని ప్రజలకు భరోసా ఇచ్చారు. 50రోజుల్లో జరిగే ఎన్నికలలో జగన్ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారని అలాగే చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ప్రతి ఒక్కరు సైనికుల్లా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శుక్రవారం నుంచి శ్రీ రామేశ్వర స్వామి దేవస్థానంలో శివరాత్రి వేడుకలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మరకత లింగ దర్శనం పుణ్యప్రదం సర్వపాప హరణం ఆలయ విశిష్టత బెలుగుప్ప లోని శ్రీ రామలింగేశ్వర లింగం నవరత్నములలో ఒకటైన మరకతమతో నిర్మించబడినది. ఇంత పెద్ద పరిమాణంలో ప్రతిష్ఠి బడిన మహా మాన్విత మరకత లింగం దక్షిణ భారతదేశంలోనే అపురూపం ఈ రామేశ్వర లింగం 11వ శతాబ్దంలో దాదాపు 1000 సంవత్సరాలు క్రితం కులో తుంగ చోళ కాలమున తపోశక్తి సంపన్నులైన మునులు శక్తి పాతములచే ప్రతిష్టింపబడినది. ఈ దివ్య లింగం అనన్య సామాన్యమైన మహాశక్తి సమనిత్వమై భక్తుల కోర్కెలను ఈడేరుస్తూ తేజోమయమై విరుజిల్లుచున్నది దర్శన ఫలితం పవిత్ర మరకత లింగం నుండి వెడిలిన శక్తి పుంజములు సోకిన యెడల అనేక శరీరక మానసిక రోగములు నయమగునని సంతాన ప్రాప్తి సకల అభీష్ట సిద్ధి కలుగునని స్వామిని సేవించిన వారు భక్తి జ్ఞాన వైరాగములతో ఆత్మజ్ఞానం పొంది మోక్ష ప్రాప్తికి అర్హులగుదరని ప్రతీతి ఎనిమిదో తేదీన శుక్రవారం జరుగు పూజా కార్యక్రమంలు ఉదయం నుండి పుణ్యహావాచనాది కార్యక్రమాలు 7 నుండి 9 గంటల వరకు పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, బిల్వార్చన, నైవేద్యం మహా మంగళహారతి. 12:15 నిమిషాలకు శ్రీ పార్వతి పరమేశ్వర కళ్యాణోత్సవం మరియు ప్రసాద వితరణ సాయంత్రం నాలుగు గంటలకు శివపార్వతులను పుర వీధుల గుండా ఊరేగింపు రాత్రి 10 గంటలకు లింగోద్భవ కాలానంతరం వరకు రుద్రాభిషేకం జరుగును. అనంతరం తెల్లవారుజాము వరకు సకల దేవాలయ భజన బృందాలచే శివనామ సంకీర్తనతో భజన కార్యక్రమం నిర్వహించబడును. ఈ కార్యక్రమాలు కార్య నిర్వహణ అధికారి శోభారాణి మరియు వంశ ఫారంపర్య అర్చకులు, భక్తులు, గ్రామ ప్రజలు నిర్వహించెదరు, కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివపార్వతుల కళ్యాణం వీక్షించండి అన్నారు.

# కార్యకర్తలకు అండగా ఉంటాం

### అమిలినేని సురేంద్రబాబు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్**

ప్రతి కార్యకర్తకు పూర్తిగా సహకారం అందించి అండగా ఉంటామని కళ్యాణదుర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు స్పష్టం చేశారు. కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలోని మండలాల పరిధిలో కార్యకర్తలతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చే సత్తా కార్యకర్తలదేనని ఆయన స్పష్టం చేశారు. రానున్న ఎన్నికలు ప్రతి కార్యకర్తకు ఒక గొప్ప లక్ష్యం అని తెలిపారు. ప్రతి ఒక్కరూ సైనికుడి లా వ్యవహరించి పార్టీ గెలుపు కు కృషి చేయాలని పిలుపునిచ్చారు. వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపారు.








## నారా భువనేశ్వరికి ఘన స్వాగతం

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరికి జిల్లా నేతలు ఘన స్వాగతం పలికారు. బుధవారం మధ్యాహ్నం జిల్లాకు చేరుకున్న ఆమెకు రాష్ట్ర మాజీమంత్రి పరిటాల సునీత, సింగనమల టిడిపి అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ ఘనస్వాగతం పలికారు.

## పోలీసు సంక్షేమ కార్యక్రమాల అమలుపై జిల్లా ఎస్పీ సమీక్ష

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో సిబ్బంది కోసం అమలు చేస్తున్న సంక్షే మ కార్యక్రమాలను బుధవారం జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ సమీక్షించారు. పోలీసు సిబ్బంది, వారి కుటుంబాల కోసం సంక్షేమ కార్యక్రమాలను ఇంకా అభివృద్ధి చేసేలా



ఈ సమావేశంలో చర్చించారు. పోలీసు అధికారులు, స్పెషల్ బ్రాంచి అధికారులు, పోలీసు వెల్ఫేర్ కమిటీ, అసోసియేషన్ సభ్యులతో ఎస్పీ మాట్లాడారు. ఈసమావేశంలో అదనపు ఎస్పీ ఆర్ విజయభాస్కర్ రెడ్డి (పరిపాలన), ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఎస్ లక్ష్మినారాయణ రెడ్డి, ఎస్బీ సి.ఐ లు జాకీర్ హుస్సేన్, ఇందిర, ఆర్ఐ లు రాముడు, రెడ్డెప్పరెడ్డి, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్ పాల్, తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి పిహెచ్‌సి కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారులు

లేపాక్షి మేజర్ న్యూస్: మండల కేంద్రంలోనిప్రాథమిక ఆరోగ్య కేంద్ర న్ని సోమవారం నాడు శ్రీ సత్య సాయి జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్ వి కృష్ణారెడ్డి,పల్స్ పోలియో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విక్రమ్ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డ్స్ తనిఖీ చేశారు. అనంతరం పల్స్



పోలియో కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగింది. లేపాక్షి గ్రామంలో ఇంటింటికి వెళ్లి పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారా లేదా అని ఆరోగ్య అంగన్వాడీ సిబ్బంది పని తీరును పరిశీలించారు. వీరితోపాటు పీహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ వెంకట చిరంజీవి సిబ్బంది వున్నారు.అదేవిధంగా ఆరోగ్య,అంగన్వాడీ కార్యకర్తలు ఆదివారం నాడు పల్స్ పోలియో చుక్కలను వేయించుకోని పిల్లలకు గ్రామంలో ఇంటింటికి వెళ్లి 88 చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగింది.

## యువత భవిష్యత్తుకు భరోసా మన చంద్రన్న – జేసీ అస్మిత్‌రెడ్డి

తాడిపత్రి మేజర్ న్యూస్ : యువత భవిష్యత్తుకు భరోసా మన చంద్రన్న అంటూ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జేసీ అస్మిత్ రెడ్డి పట్టణంలోని 1వ వార్డు గాంధీ నగర్ లో బుధవారం పర్యటించారు. షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీలో భాగం గా ప్రజలను పలకరిస్తూ వారు ఎదుర్కొంటున్న సమస్యల ను అడిగితెలుసు కుంటూ పార్టీ కార్యకర్తల తో కలిసి వార్డులో ఇంటింటికి తిరుగుతూ టిడిపి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో ఉన్నా సూపర్ సిక్స్ పథకాల ను ప్రజలకు వివరించారు.అలాగే ప్రజల భవిష్యత్తు కు గ్యారెంటీ ఇవ్వగల ఏకైక వ్యక్తి నారా చంద్రబాబునాయుడు అని అలాగే అన్ని వర్గాలు అభివృద్ధి చెందేలా మేనిఫెస్టో ప్రకటించారని ప్రజలకు వివరించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో టిడిపి కౌన్సిలర్లు,టిడిపి నాయకు లు, జనసేన కార్యకర్తలు,జేసీ అభిమాను లు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## 8న యువనేత నారా లోకేష్ శంఖారావం కార్యక్రమం

- పీవీఆర్ ఫంక్షన్ హాల్ ఎదురుగా సభ కార్యక్రమం
- నాయకులు, కార్యకర్తలు తరలిరండి
- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్



మాట్లాడుతున్న తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్

**కదిరి, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న శాంఖరావ కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఐదు రోజుల పాటు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కదిరి తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 8న పుట్టపర్తి నుండి నారా లోకేష్ కదిరి పట్టణానికి చేరుకొంటారని, ఆపై కదిరి పట్టణ సమీపంలోని మదనపల్లి రోడ్డులో పీవీఆర్ ఫంక్షన్ హాల్ ఎదురుగా మధ్యాహ్నం శంఖారావ సభ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నాయకులు, మండలాల కన్వీనర్లు, పట్టణ మాజీ కౌన్సిలర్లు, క్లస్టర్ ఇన్‌చార్జులు, యూనిట్ ఇన్‌చార్జులు, కుటుంబ సాధికారిత సభ్యులు హాజరుకావాలన్నారు. ఎన్నికలకు ముందు ఈ సభను నిర్వహించడం జరుగుతుందని, ఎన్ని కలను ఎలా ఎదుర్కోవాలి, సన్నద్ధంపై యువనేత ఆధ్వర్యంలో చర్చిం చి, పూర్తి సంసిద్ధమవుదామని పేర్కొన్నారు. తెదేపా కుటుంబ సభ్యులు విరివిగా పాల్గొనాలని కోరారు. సమావేశంలో పట్టణాధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, రెడ్డిశేఖర్‌రెడ్డి, కొండయ్య, నాయకులు పాల్గొన్నారు.

## 45% నిర్మాణంతో ఆసుపత్రిని ఎలా ప్రారంభిస్తారు?

**– మునిసిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి**



తాడిపత్రి మేజర్ న్యూస్: 45% నిర్మాణాలతో ఆసుపత్రి ఎలా ప్రారంభిస్తారు మునిసిపల్ ఛైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే పై మండిపడ్డారు. పట్టణంలోని తన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బుధవారం ఆయన మాట్లాడుతూ తాడిపత్రిలో ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవం అని ఎమ్మెల్యే కొత్త ఆర్భాటం మొదలుపెట్టాడు అని , నూతనంగా కట్టిన ఈ భవనం లో కనీసం మౌలిక వసతులను కూడా పూర్తిగా అమర్చకుండా , ఆపరేషన్ థియేటర్ , వైద్య పరికరాలు లేకుండా , ఎటువంటి నిర్మాణం కూడా పూర్తి కాకుండానే కేవలం దగ్గరలో రానున్న ఎన్నికలకు స్టంట్ తప్ప ఇంకేం కాదు. 75% గతంలో ఉన్న మంచాలు తప్ప 100 పడకల ఆసుపత్రి కి నూతన మంచాలు కూడా అందుబాటులో లేవు అని అన్నారు. ఆసుపత్రిలో ఉండాల్సిన టాయిలెట్లు , మంచి నీటి వసతి , డ్రైనేజ్ లాంటివి ఏవి కూడా పూర్తి స్థాయిలో లేకుండా కేవలం శిలాఫలకాల మీద తమ పేరు వేసుకోవాలనే ఆతృత , బిల్లులు చేసుకొని జేబులు నింపుకోవాలనే తపన తప్పించి ప్రజలకు ఉపయోగపడాలనే ఆలోచన ఏమాత్రం లేదు అని అన్నారు. ఈ ఒక్క ప్రభుత్వ ఆసుపత్రి మాత్రమే కాదు ,ఆర్.టి.ఓ కార్యలయం , ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ , ప్రైమరీ హెల్త్ సెంటర్ , మాంసాహార మార్కెట్ ఇలా ప్రతి ఒక్కటి అరకొరా నిర్మాణాలతో ఆగిపోయినవే , వీరు అన్నీ అనుమతులతో , నిభందనల మేరకే వీటిని నిర్మించి ఉంటే కోర్టు వీటిని ఆపమని చెప్పవు అని అన్నారు. వీరు కేవలం కాంట్రాక్టుల పేరుతో బినామీల ద్వార ఎమ్మెల్యేతన జేబులు నింపుకోవడం కోసం ఎక్కడ పడితే అక్కడ నిర్మాణాలు మొదలు పెట్టి వదిలేస్తున్నారు అని జెసి ప్రభాకర్ రెడ్డి అన్నారు. చివరగా అసంపూర్తిగా ఉన్నవి నిర్మాణాన్ని కి వచ్చిన ఆహ్వానానికి తను వెళ్లడం లేదని ఆహ్వానాన్ని తిరస్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## కలిసికట్టుగా పని చేద్దాం.. వైఎస్ఆర్సీపీని గెలిపించుకుందాం

- సంక్షేమ పథకాలు అన్నీ అమలు చేసి.. విశ్వసనీయత చాటుకున్న పార్టీ మనది – చంద్రబాబు ప్రజలకు చేసింది శూన్యం
- మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం' లో దిశానిర్దేశం – రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి
- అందరం కలిసి.. శింగనమల సెంటిమెంట్‌ను నిలబెడుదాం – శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త ఎం. వీరాంజనేయులు
- పాల్గొన్న పెనుకొండ ఎమ్మెల్యే , అనంతపురం పార్లమెంట్ సమన్వయకర్త ఎం. శంకర్ నారాయణ





**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** వివక్షకు తావులేకుండా దేశ చరిత్రలో ఏ పార్టీ, ఏ రాజకీయ నాయకుడూ, ఎప్పుడు ఎన్నడూ చేయని విధంగా రాష్ట్ర ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి పాలనను అందించిన జగన్మోహన్ రెడ్డిని, మరో 30 రోజుల్లో జరగనున్న ఎన్నికల్లో కలసికట్టుగా పని చేసి మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకుందా మని సాంబ శివారెడ్డి పిలుపునిచ్చారు. బుక్కరాయసము ద్రం మండల పరిధిలో ఉన్న ఎస్.ఆర్.ఐ.టి ఇంజనీరింగ్ కళాశాలలో 'మేము సిద్ధం..మా బూత్ సిద్ధం' కార్యక్రమంలో భాగంగా బూత్ ప్రెసిడెంట్స్‌తో సాంబ శివారెడ్డి, శంకర్ నారాయణ, వీరాంజనేయులు సమావే శం నిర్వహించారు. బూత్ లను ఎలా సిద్ధం చేయాలి, బలోపేతం చేయడానికి విధులు, మరియు బాధ్యతలపై, బూత్ అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. రాష్ట్రం లో ఏ గ్రామానికి వెళ్లిన ఏ ఇంటికి వెళ్లి అడిగినా జగనన్న అందించిన సంక్షేమమే కనిపిస్తుందన్నారు. విశ్వసనీయతతో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత దేశ రాజకీయాలలో జగన్మోహన్ రెడ్డికే దక్కుతుం దన్నారు. జగనన్న విశ్వసనీయతతో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసారని కాలర్ ఎగరేసి చెప్పుకో వచ్చన్నారు. 2014 లో చంద్రబాబు 650 పేజీలతో మేనిఫెస్టో తెచ్చి అందరిని మోసగించారన్నారు. తప్పుడు వాగ్దానా లతో అధికారంలోకి వచ్చి వారి వర్గానికి మాత్రమే ఆదాయాన్ని సమకూర్చి ప్రజలను మోసం చేశారన్నారు. తప్పుడు వాగ్దానాల వలలో పడొద్దని 2014లో ఏ విధంగా నమ్మించి మోసం చేశాడో, అదేవిధంగా ఈసారి కూడా మోసం చేస్తాడని ప్రతి కుటుంబం సభ్యులకు వివరించాలన్నారు. చంద్రబాబు నేతృత్వంలోని పెత్తందార్ల కూటమిని నమ్మవద్దని సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను ఎన్నుకోవాలని పిల్లల భవిష్యత్తు కోసం జగనన్నను మాత్రమే నమ్మాలనే విషయాన్ని ప్రజలకు వివరించాలన్నారు. కరోనా కష్టకాలంలో జగనన్న ప్రజలకు చేసిన మేలును ఇంటింటికీ వెళ్లి వివరించాలన్నారు. కరోనా సమయంలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో కనిపించలేదన్నారు. బూత్ ప్రెసిడెంట్ మరియు బూత్ కోర్ కమిటీ సభ్యులు తమ బూతు పరిధిలోని వాలంటీర్లు మరియు గృహ సారథులతో కలిసి కనీసం 60 శాతం ఓట్లు వైసీపీకి పడేలా వ్యూహాన్ని రూపొందించాలన్నారు. జగనన్న అందించిన సంక్షేమ పథకాల మేలుని మరోసారి లబ్ధిదారులకు గుర్తు చేయాలన్నారు. 2019 లో వైస్సార్సీపీ మేనిఫెస్టో లో అమలుపర్చిన హామీలన్నీ 100 శాతం నెరవేర్చామన్నారు. రాను న్న ఎన్నికలకు జగనన్నని ముఖ్యమంత్రిని చేసుకోవటానికి మనమం దరం సిద్ధం అవ్వాలని కోరారు. మరింత సంక్షేమం అభివృద్ధి జరగాలంటే జరగబోయే ఎన్నికలలో జగనన్నని ముఖ్యమంత్రిని చేసుకుందామని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకు లు, బూత్ ప్రెసిడెంట్స్, బూత్ వైస్ ప్రెసిడెంట్స్, పాల్గొన్నారు.

# సైకో జగన్ రెడ్డిని ఇంటికి సాగనంపాల్సిందే!

**-అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడిచిన జగన్ రెడ్డి**

**-విగ్రహ దాత సవితమ్మకు గజమాల, పూలవర్షంతో స్వాగతం**

**-అంబేద్కర్ విగ్రహంను ఆవిష్కరించిన పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ**



**రొద్దం, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండలం చిన్నమంతురు గ్రామానికి గత సంవత్సరం గ్రామస్తుల కోరిక మేరకు అంబేద్కర్ విగ్రహాన్ని సవితమ్మ విరాళంగా అందజేశారు. నేడు విగ్రహ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం విగ్రహ ఆవిష్కరణ చేసిన సవితమ్మ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత, భారతదేశం మొట్ట మొదటి న్యాయ శాఖా మంత్రి డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ అని అందరి వాడు అంబేద్కర్ అణగారిన వర్గాల సామాజిక, ఆర్థిక సాధికారత కోసం జీవితాంతం పరితపించిన మహనీయుడు అంబేద్కర్, అంబేద్కర్ గురించి మాట్లాడుకోవడం అనేది మన అదృష్టం తో పాటు అది ఆయన గొప్పతనం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అట్టడుగు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని ఆ మహానుభావుని గురించి ఎంత మాట్లాడిన తక్కువేనని ఎన్నో కష్టాలు అనుభవించిన ఆయన కష్టపడి చదివి, రాజ్యాంగం రాసి, ఈ దేశానికి దిక్సూచిగా మారాడని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా భారతదేశ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహోన్నత కీర్తి శిఖరం భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్. సామాజిక అసమానతల నిర్మూలనకు పోరాడుతూనే, అన్ని వర్గాల వారికి సమన్యాయం జరుగాలనే దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప నాయకుడు, ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. దళితులు అభివృద్ధి చెందినప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్రం అని పెనుకొండ నియోజకవర్గం తెలుగుదేశం జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టీడీపీ నాయకులు మాధవ నాయుడు, వెంకట్రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ చెన్నకేశవులు, ఎస్ అక్బర్, చంద్రశేఖర్, నాయకులు, కార్యకర్తలు, దళిత సంగం నాయకులు, కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళా పక్షపాతి జగనన్న- మంత్రి ఉషశ్రీ చరణ్



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మహిళ పక్ష పాతి అని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, నియోజకవర్గ సమన్వయకర్త ఉషా శ్రీ చరణ్ తెలిపారు. మండల కేంద్రమైన సోమందేపల్లి లోని వెంకటేశ్వర కళ్యాణ మంటపం లో బుధవారం జరిగిన అంతర్జాతీయ మహిళ దినోత్సవం కు మంత్రి హాజరయ్యారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు అన్ని రంగాల్లో రాణించడానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంద నున్నారు. డ్వాక్రా సంఘాలకు ఆర్థికంగా ఎదగడానికి స్త్రీ నిధి రుణాలు, సున్నా వడ్డీ తో పాటు 45 ఏళ్ళు నిండిన వారికి వైఎస్సార్ చేయూత పథకం ద్వారా రూ.18,750ల ఆర్థిక సహాయం ప్రతి ఏడాది అందిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన నామినేటెడ్ పదవుల్లో 50శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కే దక్కిందన్నారు. మహిళలు అక్షరాస్యత తోనే అన్ని రంగాల్లో రాణించడానికి సాధ్యమవుతుందని చెప్పారు. అంగన్వాడీ కార్యకర్తల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగమ్మ, సర్పంచ్ గంగాదేవి, ఏజీపి భాస్కర్ రెడ్డి, వైసిపి నాయకులు నారాయణ రెడ్డి, వెంకట రత్నం, ఐసీడీఎస్ అధికారులు శాంత లక్ష్మి, అనురాధా, శుభా రాణి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# హెూంగార్డ్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన సీఎం



ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్సీ ఉమర్ ఖాన్ (ఫైల్ ఫోటో)

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** కదిరి పట్టణము కు చెందిన హెూంగార్డ్ నాగార్జున ఆరు నెలల క్రితం ముదిగుబ్బ దగ్గర జరిగిన ఆటో యాక్సిడెంట్లో కాలు విరిగి పూర్తిగా నడవలేని పరిస్థితి నెలకొంది. ఆ బాధను నాగార్జున కుటుంబ సభ్యులు గత కొద్దిరోజులు కిందట పుట్టపర్తి విమానాశ్రయం దగ్గర సీఎంకి విన్నపించుకోవడానికి పుట్టపర్తి శ్రీ సత్య సాయి బాబా విమానాశ్రయం వచ్చారు. ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ కు సీఐ హేమంత్ కుమార్ విషయం చెప్పగా చలించిన ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ వెంటనే హెూంగార్డ్ నాగార్జున సమస్యని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్‌బిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లి హెూం గార్డ్ నాగార్జునకు సీఎం సహాయ నిధి కింద అతని కుటుంబానికి రూ.10లక్షల చెక్ ను బుధవారం అందించారు. హెూంగార్డ్ నాగార్జున కుటుంబ సభ్యులు రాష్ట్రం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, హిందూపురం శాసనమండలి సభ్యులు షేక్ మహమ్మద్ ఇక్బాల్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## సర్పంచ్‌పై జరిగిన దాడిని ఖండిస్తున్నాం

**- పెనుకొండ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ**

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని రొద్దం మండలం బీదానపల్లి గ్రామంలో గ్రామ కంఠం ఆధ్వర్యంలో ఉన్న చింత చెట్టును వైసీపీ నాయకులు రూల్స్ ధిక్కరించి ఫారెస్ట్ అధికారులతో అనుమతులు పొంది చెట్టును కొట్టడానికి ప్రయత్నిస్తున్నారని అడ్డుకోబోతున్న తెలుగుదేశం పార్టీ సర్పంచ్ మంజు పై దాడికి పాల్పడడంను తీవ్రంగా ఖండిస్తున్నామని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సర్పంచ్ మంజు ని సవితమ్మ పరామర్శించారు. ఈ సందర్భంగా సవితమ్మ మీడియాతో మాట్లాడుతూ రోజురోజుకీ వైసీపీ నాయకుల ఆగడాలు మితిమీరిపోతున్నాయని ఆఖరికి పచ్చని చెట్లను కూడా నరికి వేస్తున్నారని బీధానపల్లిలో గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఉన్న చింత చెట్టును కొట్టివేస్తుండగా అడ్డుకున్న సర్పంచ్ మంజూ పై దాడి చేసిన వారిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని తీసుకోకపోతే ఖచ్చితంగా ప్రైవేట్ కేసు వేస్తానని తెలిపారు. మంత్రి ఉషశ్రీ చరణ్ కార్యకర్తలను, నాయకులను రెచ్చగొట్టడం మానుకోవాలని లేకుంటే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



**నేడు నారా లోకేష్**

## శంఖారావం సభను విజయవంతం చేయండి

**- బికే పార్థసారథి**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణం మడకశిర రోడ్డు నందు గల తేజోకిరణ్ ప్లాస్టిక్ ఫ్యాక్టరీ పక్కన రేపు అనగా గురువారం సాయంత్రం 4.00 తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ శంఖారావం సభను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులను, కార్యకర్తలను శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే బికే పార్థసారథి కోరారు. ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్లు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ ఇంచార్జీలు, యూనిట్ ఇంచార్జీలు, బూత్ లెవల్ ఏజెంట్లు, కుటుంబ సాధికార సభ్యులు, ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు సిద్దయ్య, లక్ష్మి రెడ్డి, నరహరి, జిల్లా అధికార ప్రతినిధి రోద్దం నరసింహులు, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చిన్న వెంకట రాముడు, భానుకీర్తి, సంజీవరెడ్డి, సుబ్బరాయుడు, పోతిరెడ్డి, శేఖర్, శ్రీనివాస రెడ్డి, దోని లక్ష్మి నారాయణ, ఉప్పర గోపాల్, ఈశ్వర్, మురళి, ఆనంద్, కసప్ప, బాలు నాయక్, సూరి, తిమ్మయ్య, చంద్ర మౌళి, గోపాల్ యాదవ, షీప్ ఫారం శ్రీనివాసులు, చిన్నా రాయల్, బాలు, నాగభూషణప్ప తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్‌కు స్వాగతం పలికిన బికే



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి విమానాశ్రయంలో యువ నాయకులు నారా లోకేష్ బాబుకు సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే బి.కె పార్థసారథి ఘన స్వాగతం పలికారు. శంఖారావం కార్యక్రమంలో భాగంగా సత్యసాయి జిల్లా పర్యటనకు విచ్చేసిన జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబుకు పుట్టపర్తి ఎయిర్పోర్ట్ నందు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

## అబాకస్‌లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని రూపరాజా పీసీఎంఆర్ విద్యార్థులు అబాకస్ లో తమ ప్రతిభను ఘనపరిచారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్, డైరెక్టర్ రూప రాజాకృష్ణ, ప్రిన్సిపాల్ నరేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విశ్వం ఎడ్యుకేట్ స్కూల్ ఆధ్వర్యంలో అబాకస్ వేదిక్ మాథ్స్ జిల్లా లెవెల్ కాంపిటీషన్లో మా విద్యార్థులు ప్రతిభ కనపరచడం జరిగిందని వారు తెలిపారు. స్టార్ జూనియర్ లెవెల్ 3లో రెండవ తరగతి చదువుతున్న ఆసియా మొదటి బహుమతి కాగా, సీనియర్ లెవెల్ రెండు లో 5వ తరగతి చదువుతున్న సాయి సమిత రెండవ బహుమతిని కైవసం చేస్తోందని తెలిపారు. అదేవిధంగా స్టార్ జూనియర్ లెవెల్ ఒకటిలో ఒకటవ తరగతి చదువుతున్న ఉషశ్రీ మూడవ బహుమతి సాధించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్ తో పాటు డైరెక్టర్ రూప రాజా కృష్ణ, జగదీష్, కరస్పాండెంట్ నాగమోహన్ రెడ్డి, ప్రిన్సిపాల్ నరేష్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, బోధ నేతర సిబ్బంది అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

**మేరా పెహలా ఓటు**

## దేశ్ కేలియే కార్యక్రమంపై అవగాహన

**- ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ప్రభాకర్ రెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కే హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు "మేరా పెహలే ఓటు దేశ్ కేలియే" అనే కార్యక్రమం పై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి.గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల నడుమ నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి, గోపాల్ నాయక్ మాట్లాడుతూ ఓటు హక్కు వచ్చిన యువకులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, ఎన్నికలను అవగాహన చేసుకుని మంచి నాయకులను ఎన్నుకుంటే భవిష్యత్తు బంగారు భవిష్యత్తు అవుతుందని తెలిపారు. అదేవిధంగా యువత ప్రవలో ప్రలోభాలకు లోను కాకుండా స్వచ్ఛమైన నిర్ణయము ఒక్క ఓటు ఒక జీవితముతో సమానము అని వారు తెలియజేశారు. ధనిక పేదల మధ్య అంతరం లేకున్నా ఓటు హక్కును కల్పించారని వాటిని యువత సద్వినియోగం చేసుకొని రాజకీయ అవగాహనతో ఓటు వేయాలని తెలిపారు. అనంతరం ఓటు ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సెమీవుల్ల, చిట్టెమ్మ, కిరణ్ కుమార్, భువనేశ్వరి, పుష్పావతి, సరస్వతి, స్వామి, బోధ నేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఒడిసిలోనే ఐఐటి కోర్సుకు సంబంధించి నాణ్యమైన విద్య

### – ఐఐటీపై వశిష్ట పాఠశాలలో అవగాహన



**ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రములోని వశిష్ట పాఠశాలలో బుధవారం ఐఐటీ కొర్సుపైవిద్యార్థుల తల్లిదండ్రులకు నిష్ణాతులచే అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న యంఈఓ–2 రమణ మాట్లాడుతూ.. గతంలో ఐఐటీ పోటీ పరీక్షలకు నాణ్యమైన విద్యను మహానగ రాల్లో మాత్రమే బోధించేవారని, ప్రస్తుత రోజులలో గ్రామీణ ప్రాంతాలలోనీ ప్రవేటు పాఠశాల లో కూడా లభ్యం కావడం హర్షించతగ్గ విషయం అన్నారు. ఈ సదవకాశాన్ని విద్యా ర్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలి కోరారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాం డెంట్ శివశంకరరెడ్డి, డైరెక్టర్ సుమతి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

## ఆరోగ్యశ్రీ పేదలకు వరప్రదాయిని..



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ఆరోగ్య శ్రీ పథకం పేద ప్రజలకు వరప్రదాయిని, సవ్యంగా ఉపయోగించు కొంటే కుటుంబం యావత్తు ఆరోగ్యరక్ష పొంద వచ్చు అని వైద్యధికారి డాక్టర్ భానుప్రకాష్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధి లోని మామిళ్ల కుంట పల్లి నందు జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యకమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లా డుతూ ఆరోగ్యశ్రీ పారితోషకం రూ. 5 లక్షల నుండి 25 లక్షల వరకూ పెంచిన దరిమిలా ఈ సదవకాశంను ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భముగా ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంనకు హాజరు అయిన 379 మంది కి ఆరోగ్య పరీక్షలు, స్పెష లిస్ట్ డాక్టర్ ల పరీక్ష, చికిత్స, ఉచిత మందుల పంపిణీ, రిఫరెల్ సర్వీస్ సేవలు అంద చేశారు. ఈ కార్యక్రమం నందు ఆరోగ్య, 104, సచివాలయ సిబ్బందితో పాటు వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## శంఖారావం సభను విజయవంతం చేయండి



మడకశిర మేజర్ న్యూస్ : గురువారం పట్టణ పరిధిలోని చీపులేటి గ్రామం వద్ద ఉమ్మడి టిడిపి, జనసేన పార్టీల నేతృత్వంలో నిర్వ హించ తలపెట్టిన శంఖారావ సభకు టిడిపి జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హాజరు వుతున్న పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో సభకు హాజరై విజయవంతం చేయాలని అభ్యర్థి సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ నేపత్యంలోనే బుధవారం సభ నిర్వహించ తలపెట్టిన ప్రాంగణం వద్ద మాజీ ఎమ్మెల్యే ఈరన్న, అభ్యర్థి సునిల్ లు దగ్గర వుండి మరి పనుల పర్యవేక్షిస్తూ వేగవంతం చేయడంలో నిమగ్నం అయ్యారు. వీరి వెంట మా జీ ఎంపీపీలు అశ్వత్త రామప్ప,అరుణ ఆదినారాయణ,మాజీ మండల్ కన్వీనర్ రామాం జి నేయులు,మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్, యువనాయ కులు ఈశ్వర్ సాగర్ చీపులేటి నాగరాజు, ఉమ్మడి పార్టీలకు చెందిన శ్రేణులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** పేదవారికి ఏ కష్టం వచ్చినా నేనున్నానని చెప్పి, ఆదుకునే గొప్ప హృదయం ఉన్న నాయకుడు మన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారు అని రాయదుర్గం నియోజవర్గ సమన్వయకర్త శ్రీ మెట్టు గోవిందరెడ్డి అన్నారు. నేడు రాయదుర్గం పట్టణంలో ఒకటి, వార్డ్ లో నరసింహులు సీఎం రిలీఫ్ పండుకు దరఖాస్తు చేసుకున్నారు. ఆ నిధులు మంజూరవడంతో బుధవారం మాజీ ఏపీఐఐసీ చైర్మన్,రాయదుర్గం నియోజవర్గ సమన్వయకర్త శ్రీ మెట్టు గోవిందరెడ్డి రు.1,10,000 లక్షల చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. మెట్టు గోవిందరెడ్డి స్వయంగా బాధితలు ఇంటికి వెళ్లి చెక్కును అందజేయడంతో ఆ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ పేదల జీవితాల్లో సీఎం రిలీఫ్ ఫండ్ వెలుగులు నింపుతోందన్నారు. ఆపద కాలంలో ఈ మొత్తం ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో :–స్థానిక ప్రజా ప్రతినిధులు, వార్డ్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, వార్డ్ ఇన్చార్జిలు, సీనియర్ నాయకు లు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి : డిఆర్డిఏ పిడి

**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకమును అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ నరసయ్య తెలిపారు. బుధవారం పట్టణంలోని జానకి రామయ్య కళ్యాణ మండపంలో పీఎం విశ్వకర్మ యోజనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎం ఈ అసిస్టెంట్ డైరెక్టర్ వీరయ్య, జిల్లా పరిశ్రమ శాఖ మేనేజర్ చాంద్ భాషా, డిపిఎం రామ్మోహన్, స్కిల్ డెవలప్మెంట్ మేనేజర్ రమేష్, పలువురు చేతివృత్తుల కార్మికులు మహిళా స్వయం సహాయక బృందాలు వివిధ స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ, కులంతో సంబంధం లేకుండా కుల వృత్తుల వారిని గుర్తించి వారిలో నైపుణ్యాన్ని అభివృద్ధి చేసి ఆర్థికంగా చేయూతనిచ్చి జీవనోపాధి పెంపొందించేందుకే ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నట్టు చెప్పారు. ఈ పథకంపై పట్టణ మండలాలలో స్వయం సహాయక బృందాలు పట్టణ అభివృద్ధి సంస్థ ద్వారా విస్తృత స్థాయిలో ప్రచారం చేసే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. చేతివృత్తుల వారు హస్త కళాకారులను ప్రోత్సహించడంతో పాటు వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక పథకాలు ప్రవేశపెట్టినం దున ఆయా పథకాలపై చైతన్యవంతులై లబ్ధి పొందాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారిని ఎంపిక చేసి నైపుణ్యం మెరుగుదల కోసం ఏడు రోజుల నుంచి 15 రోజుల వరకు ప్రత్యేక



శిక్షణ కల్పించడంతోపాటు శిక్షణ కాలంలో రోజుకు 500 రూపాయ లు చొప్పున స్టైఫండ్ చెల్లిస్తారని తెలిపారు. ఈ పథకం కుటుంబంలోని ఒకరికి మాత్రమే వర్తిస్తుందని ఐదు శాతం వడ్డీతో మూడు లక్షల వరకు రుణ సదుపాయం పొందవచ్చు అన్నారు. 18 సంవత్సరాల నిండి ఉన్నవారు, ప్రభుత్వ ఉద్యోగులు కాని వారు అర్హులన్నారు. ఈ పథకం కోసం కేంద్రం 13 వేల కోట్లు కేటాయించినట్లు చెప్పారు. తొలుత 15 వేల రూపాయలు చేతివృత్తుల వారికి అందించడం జరుగుతుందని ఒక లక్ష వరకు ఐదు శాతం వడ్డీతో రుణ సదుపాయం కల్పిస్తారని 18 నెలలు కంతులు అనంతరం 2 లక్షల రుణాన్ని 30 నెలల తిరిగి చెల్లించాల్సి ఉంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పట్టణ ప్రాంతాలలో సాంప్రదాయ చేతి వృత్తి శ్రామికులు హస్తకళల నిపుణులకు కేంద్ర ప్రభుత్వం విశ్వకర్మ యోజన పథకం ద్వారా ఆర్థికంగా అందరూ ఎదగాలన్న లక్ష్యంతో చేపట్టినట్లు జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ చాంద్ భాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు జి. ఎం. శేఖర్, పలువురు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆలయాల నిర్మాణాలకు ఎమ్మెల్యే భూమిపూజ

కదిరి, మేజర్ న్యూస్ :కదిరి ఎంపీడీవో కార్యా లయం ఎదురుగా బంజారాహిల్స్ నందు బుధవారం నూత నంగా నిర్మించ తలపె ట్టిన శ్రీ మారెమ్మ తల్లి, సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ దేవస్థానం భూమి పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి హాజర య్యారు. ఎమ్మెల్యే సిద్ధారెడ్డి తో పాటు బంజారా నాయకులు భూమి పూజ నిర్వ హించారు. ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దా రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి బంజారాల కృషి చేశారని, నియోజకవర్గంలో సైతం వారికి నామినేటెడ్ పదవులు, సర్పంచులు ఎంపీటీసీలుగా గెలిపిం చుకోవడం జరిగిందన్నారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయంగా ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వడిత్య శంకర్ నాయక్, పారిశ్రామికవేత్త రమేష్ నాయక్ , జడ్పిటిసి రాధాబాయి, కృష్ణా



నాయక్, చల పతి నాయక్, బంజారా సంఘ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడు తుమ్మలలో సచివాలయం ప్రారంభం

### – ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యే దుద్దుకుంట



అమడగూరు, మేజర్ న్యూస్: మండల పరిధి లోని తుమ్మలలో నేడు (గురువా రం) ఉదయం 8 గంటలకు నూత నంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు అమడగూరు మండల వైయస్సా ర్సీపి కన్వీనర్ సానే సూర్యనారాయణ రెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఉద్దేశం తో ప్రతి గ్రామ పంచా యతీలోను గ్రామ సచివాలయాన్ని ఏర్పా టు చేశారని తెలిపారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం స్థాపన లక్ష్యంగా గ్రామ సచివాలయం కోట్లాది రూపాయలు వెచ్చించి అన్ని హంగులతో సచి వాలయాలను నిర్మిం చారన్నారు. అందులో భాగంగా మండలం లోని తుమ్మల గ్రామ సచివాలయమును పుట్టపర్తి శాసనస భ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తు న్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమా నికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికా రులు, వైయస్సార్ సిపి నాయకులు, గృహ సారథులు, వాలం టీర్లు, మండల ప్రజలు హాజరుకావాలని ఆయన పిలుపుని చ్చారు.

## శంఖారావంను జయప్రదం చేయండి

### – టీడిపి మండల కన్వీనర్ రాజశేఖర్

నల్లచెరువు, మేజర్ న్యూస్ : తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్య దర్శి నారాలోకేష్ చెప ట్టిన శంఖారావం లో భాగంగా శు క్రవారం కదిరి టీడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ అధ్వ ర్యం లో దేవరచెరువు సమీపాన జరుగు శంఖారావం సభ ను చేయాలని మండల కన్వీనర్ రాజశేఖర్ కోరారు. ఈ కార్యక్ర మానికి మండలంలోని పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, కార్య కర్తలు, అభిమా నులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని మండల కన్వీనర్ ప్రకటనలో తెలిపారు.

## వైసీపీ పార్టీ అభివృద్ధికి కృషి

### – సోషల్ మీడియా మండల కన్వీనర్ గోరంట్ల దామోదర్ రెడ్డి



నల్లచెరువు, మేజర్ న్యూస్ : వైఎస్సార్సీపీ అభివృద్ధికి తమ వం తు కృషి చేస్తామని నల్లచెరు వు మండల నూతన సోషల్ మీడి యా కన్వీనర్ గోరంట్ల దామోదర్ రెడ్డి అన్నా రు. నాపై నమ్మ కం ఉంచి ఇంతటి అవకాశం ఇచ్చిన కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి మగ్బుల్ అహ్మద్, జట్పిటిసి అనితా విశ్వనాథ్ రెడ్డి, జే.సి.యస్ కన్వీనర్ సమువుల్లా కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వైఎస్ జగ న్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలును ప్రజలకు తెలియజేస్తూ మరోసారి జగనన్న ముఖ్య మంత్రి చేసుకోవడమే తమ లక్ష్యం అన్నారు.

## పెద్దపప్పూరు మండలంలో పర్యటించిన కేతిరెడ్డి సాయిప్రతాపరెడ్డి

తాడిపత్రి మేజర్ న్యూస్ :తాడిపత్రి నియోజకవర్గ లోని పెద్దపప్పూరు మండల పరిధిలోని తబ్జుల్ల గ్రామం నందు బుధవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయులు కేతిరెడ్డి సాయి ప్రతాప్ రెడ్డి పర్యటిం చారు. ఈ సందర్భంగా కేతిరెడ్డి సాయి ప్రతాప్ రెడ్డి గడపగడపకు తిరుగుతూ కరపత్రాలు పంచుతూ ప్రభుత్వం పథకాలు ప్రజలకు లబ్ధి పొందుతున్న విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అలాగే దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాల అమలు చేస్తున్న ఏకైక వైయస్సార్ ప్రభుత్వం అని తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాల న్నారు. ఈ కార్యక్ర మంలో సచివాలయ సిబ్బంది, వైఎస్ఆర్సిపి నాయ కులు, పాల్గొన్నారు.



# బీసీలంతా సీఎం జగన్ వెంటే..

**– టిడిపి, జనసేన బీసీ డిక్లరేషన్‌ను ప్రజలు నమ్మరు – వైకాపా ఎమ్మెల్యే, అనంతపురము పార్లమెంట్ సమన్వయకర్త మాలగుండ్ల శంకరనారాయణ**



మాట్లాడుతున్న వైకాపా ఎమ్మెల్యే, అనంతపురము పార్లమెంట్ సమన్వయకర్త మాలగుండ్ల శంకరనారాయణ

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్ల ఏళ్ల పాలనలో రాష్ట్రంలో బీసీ సామాజిక వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు రూపంలో దాదాపు రూ. 1.50 లక్షల కోట్లు నేరుగా జమ చేశారని, బీసీలకు ఇంత పెద్ద ఎత్తున మేలు చేసిన సీఎం రాష్ట్రంలో ఎవరు లేరని, వచ్చే ఎన్నికల్లోనూ బీసీలంతా సీఎం జగన్ వెంటే నడుస్తారని వైకాపా ఎమ్మెల్యే, అనంతపురము పార్లమెంట్ సమన్వయకర్త మాలగుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. బుధవారం ఆయన వైసీపీ జిల్లా కార్యాలయంలో వైసీపీ బీసీ జోనల్ కార్యదర్శి బీసీ రమేష్ గౌడ్, ఏడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ పామిడి వీరాంజీనేయులతో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 14 ఏళ్లు ఏపీ ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు నాయుడు బీసీలకు చేసిన మోసాలు రాష్ట్ర ప్రజలందరికి తెలుసునని, కేవలం బీసీ ప్రజలకు పనిముట్లకు మాత్రమే పరిమితం చేసి ఆర్థిక, రాజకీయ, సంక్షేమాన్ని విస్మరించారని తెలిపారు. టిడిపి,జనసేన కూటమి ప్రకటించిన బీసీ డిక్లరేషన్ చెత్త డిక్లరేషన్ అన్నారు. చంద్రబాబు మోసపు హామీలు, వాగ్దానాలను రాష్ట్రంలోని బీసీ ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. బీసీల సంక్షేమం అభివృద్ధి, సంక్షేమం కోసం 14 ఏళ్ల చంద్రబాబు హయంలో, సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఐదేళ్ల ఎవరు ఎంత ఖర్చు చేశారో బహిరంగ చర్చకు సిద్దమా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ, మున్సిపల్ చైర్మన్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, మేయర్, ఎంపీపీ, జెడ్పిటిసి పదవుల్లోనూ బీసీలకు సీఎం జగన్ ప్రాధాన్యత కల్పించారన్నారు. బలహీన వర్గాల ప్రజలను బలమైన వర్గాలుగా తీర్చిదిద్దిన ఘనత జగన్‌కు దక్కుతుందని కొనియాడారు. వైకాపా బీసీ సెల్ జోనల్ కోఆర్డినేటర్ బీసీ రమేష్‌గౌడ్ మాట్లాడుతూ చంద్రబాబుకు బీసీలు ఎన్నికల సమయంలోనే మాత్రమే గుర్తుకు వస్తారన్నారు. టిడిపి హయంలో నాయీ బ్రహ్మణులు తమ సమస్యలపై విన్నవించేం దుకు వెళ్లితే తోకలు కత్తిరిస్తా అని బెదిరింపులకు పాల్పడిన చరిత్ర చంద్రబాబుది అన్నారు. బీసీలకు రాజకీ యంగా, ఆర్థికంగా బలోపేతం చేసింది సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డే అని కొనియాడారు. ఈ సమావేశంలో వైకాపా బీసీ సెల్ మహిళా నాయకురాలు కృష్ణవేణి, కార్పొరేటర్ శ్రీనివాసులు, పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికల్లో మీడియా కీలక భూమిక పోషించాలి

**– రాబోయే రోజుల్లో అవసరమైన సహాయ సహకారాలు అందించాలి – జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల్లో మీడియా కీలక భూమిక పోషించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో సార్వత్రిక ఎన్నికలు – 2024పై ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించగా, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల్లో మీడియా పాత్ర అత్యంత ముఖ్యమైనదన్నారు. ఎన్నికల కోడ్ ఎప్పుడైనా వచ్చే అవకాశం ఉందని, రానున్న సాధారణ, పార్లమెంట్ ఎన్నికల్లో పాత్రికేయులు ప్రజలకు సరైన సమాచారాన్ని అందించడంలో ముఖ్య పాత్ర పోషించాలన్నారు. ఎన్నికల కమీషన్ నియమ నిబంధనలను పాటించేలా మీడియా ప్రధాన భూమిక వహించాలన్నారు. ఎన్నికల్లో జిల్లా యంత్రాంగం, జిల్లా ఎన్నికల అధికారికి, మీడియాకు మధ్య సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. ఎన్నికల్లో మీడియా పాత్రపై అన్ని రకాల అంశాలను తెలియజేయడం కోసం శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యంగా పెయిడ్ న్యూస్ కి సంబంధించి ఎన్నికల కమీషన్ నుంచి కొన్ని సూచనలు ఉన్నాయని, ఇందుకోసం ఎంసిఎంసి (మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ) ఉంటుందని, నోడల్ అధికారి ఉంటారని, కమిటీ సర్టిఫికేషన్ జరిగిన అనంతరం నిర్ణయించిన డిఐపిఆర్ఓ రేట్స్ కు అనుగుణంగా పెయిడ్ న్యూస్ ప్రచురించాలన్నారు. సోషల్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ఏ చిన్న విషయమైనా ఓటర్లకు వెంటనే చేరువ అవుతుందని, ఎన్నికల్లో ఓటర్లను చైతన్యపరచడంలో మీడియా కీలక పాత్ర పోషించాలని సూచించారు. ఏదైనా వార్తను ప్రచురించే ముందు ఫ్యాక్ట్ చెక్ సరిచూసుకొని ప్రచురించాలని సూచించారు. రాజకీయ ప్రకటనలు, సోషల్ మీడియా, బల్క్ ఎస్ఎంఎస్ లు, వాయిస్ మెసేజ్ లు, సినిమా హాల్లో ప్రకటనలు, ఈ పేపర్లు, రేడియోలలో ముందుగా ఎంసిఎంసి ద్వారా సర్టిఫై అయిన తర్వాతనే ప్రచురించాలన్నారు. ఎన్నికల కమీషన్ గైడ్లైన్స్ ని ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఈ సందర్భంగా ఎంసిఎంసి అండ్ పెయిడ్ న్యూస్, ప్రీ సర్టిఫికేషన్ ఆఫ్ యాడ్స్ ఎక్స్పెన్స్, మీడియా ఎలెక్షన్స్ పర్సెప్షన్ మేనేజ్మెంట్, రోల్స్ అండ్ రెస్పాన్సిబిలిటీస్, మీడియా సెల్, సాధారణ నిబంధనలు, కమ్యూనికేషన్ స్ట్రాటజీ, తదితర అన్ని రకాల అంశాలపై హ్యాండ్లూమ్స్ అభివృద్ధి అధికారి బసవరాజు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామిశెట్టి, డీఆర్డీఏ పిడి నరసింహా రెడ్డి, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఆల్ ఇండియా రేడియో ప్రోగ్రాం ఆఫీసర్ నాగేశ్వర్ రెడ్డి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# జగనన్న సంక్షేమాన్ని విస్తృతంగా సోషల్ మీడియాలో ప్రచారం చేయండి

**– ప్రతిపక్ష పార్టీల అసత్య ప్రచారాలను సోషల్ మీడియాతో తిప్పి కొట్టండి..**
**– తాను ఎమ్మెల్యేగా గెలిస్తే యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పిస్తా..**
**– సోషల్ మీడియా ప్రతినిధులతో కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ ఆత్మీయ సమావేశం**



**కదిరి, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలని నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వైసీపీ సోషల్ మీడియా ప్రతినిధులకు కదిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్. మక్బూల్ అహ్మద్ పేర్కొన్నారు. బుధవారం కదిరి పట్టణంలోని ఆయన కార్యాలయంలో సోషల్ మీడియా ప్రతినిధులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో బీఎస్ మక్బూల్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని ఎప్పటికప్పుడు సోషల్ మీడియాతో ప్రచారం చేయాలని, ప్రస్తుతం మారుమూల గ్రామాలకు సైతం సోషల్ మీడియా విస్తరించిందని తెలిపారు. జగనన్నపై ఉన్న అభిమానంతో మీరు నిస్వార్థంగా పనిచేస్తున్నారని, మీ సేవలు అమోఘమని కొనియాడారు. రాష్ట్రంలోని ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వం పట్ల చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పకొట్టాలని, ప్రజలకు నిజాలను నిర్భయంగా తెలియజేయాలన్నారు.రాష్ట్రానికి రెండవ సారి జగనన్న ముఖ్యమంత్రి కావాలని, ఆ దిశగా ఎక్కువ సంఖ్యలో తమ సందేశాలను సామాజిక మాధ్యమాలతో ప్రచారం చేయాలన్నారు. వైసీపీకి మీరే రథసారుథులని, తాను కదిరి ఎమ్మెల్యేగా గెలిస్తే నియోజక వర్గంలోని యువతకు ఉపాధి కల్పించే బాధ్యత తనదేనంటూ పేర్కొన్నారు. కదిరి సోషల్ మీడియా రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం పాటు నియోజకవర్గ వైసీపీ పార్టీ గెలుపుకోసం పనిచేయాలని సూచించారు. అనంతరం సోషల్ మీడియా ప్రతినిధు లు ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్.మక్బూల్ అహ్మద్‌ను దుశ్శాలువలు, పూల మాలలతో సన్మానించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పరికి సాధిక్, పట్టణాధ్యక్షుడు కొలిమి జిలాన్, సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 6301107116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కుందుర్పి, శెట్టూరు, రాయదుర్గం

# వంటగ్యాస్‌పై అదనపు చార్జీలు వసూలు చేయరాదు..

**– జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్**



పుట్టపర్తి మేజర్ న్యూస్: వంట గ్యాస్ సిలిండర్ పై వినియోగదారుల బిల్లులో ఉన్న మొత్తం కంటే అదనంగా చార్జీలు వసూలు చేయరాదని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ హెచ్చరించారు. బుధవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వంశీకృష్ణారెడ్డి తో కలిసి సమావేశం నిర్వహించారు. పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తాసిల్దారులు, ఐఓసీ, హెచ్పిఎల్, బిపిసి గ్యాస్ ఏజెన్సీల యాజమాన్యాలు, సేల్స్ ఆఫీసర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ కొందరు గ్యాస్ డెలివరీ బాయ్స్, కొంతమంది ఏజెన్సీ యజమానులు తమ గోడౌన్ల నుంచి డెలివరీ పాయింట్ దూరంగా ఉందని,అలాగే ఇతర కారణాలతో రవాణా చార్జీలు కూడా చెల్లించాలంటూ వినియోగదారుల వద్ద అదనపు మొత్తాన్ని వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. డెలివరీ బాయ్స్ రూ.50 నుంచి రూ.100 రూపాయలు దాకా వినియోగదారుల బిల్లు కన్నా అదనంగా అక్రమ వసూళ్లకు పాల్పపడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇలాంటి విషయాలు పునరావతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని పౌరసరఫరాల అధికారులకు జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. డిప్యూటీ తాసిల్దారులు, ఎంపీడీవోలు ఈ అంశంలో ప్రత్యేక చొరవ చూపి పర్యవేక్షణ చర్యలు చేపట్టాలని, వంట గ్యాస్ సిలిండర్ పై వస్తున్న ఫిర్యాదులను అరికట్టాలని ఆదేశించారు. ఎవరైనా డెలివరీ బాయ్స్ అదనంగా చార్జీలు వసూలు చేస్తే వినియోగదారులు జిల్లా పౌర సరఫరాల అధికారి లేదా సంబంధిత ఏజెన్సీ యాజమాన్యానికి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదులు రుజువైనట్లయితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని జాయింట్ కలెక్టర్ హెచ్చరించారు.

# రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బాబు రావాలి

**-బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంట**
**ీ కార్యక్రమంలో టిడిపి నేతలు**



**ధర్మవరం మేజర్ న్యూస్** రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం వల్లనే సాధ్యమవుతుందని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కమతం కాటమయ్య పేర్కొన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని 25 వ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. స్థానిక టిడిపి ఇన్చార్జ్ భీమినేని ప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కాటమయ్య మాట్లాడుతూ 2019 ఎన్నికలలో వైయస్ జగన్ చెప్పిన మాయ మాటలను నమ్మి రాష్ట్ర ప్రజలు నిండా మోసపోయారన్నారు. జగన్ చేసిన మోసం వల్ల రాష్ట్రం అప్పుల పాలై అదంతా రాష్ట్ర ప్రజల మెడకు చుట్టుకుందన్నారు. జాబ్ క్యాలెండర్ అని చెప్పి నిరుద్యోగులతో ఓట్లు వేయించుకొని అన్యాయం చేశారన్నారు. చివరికి ఒక ఏడాది కూడా జాబ్ క్యాలెండర్ ఇవ్వలేని దుస్థితిలో జగన్ ఉన్నారన్నారు. జగన్ హయాంలో నిత్యవసర సరుకులు ఆకాశాన్నంటాయన్నారు. కరెంట్ బిల్లులు చూస్తే టిడిపి పాలనకు ఇప్పటి పాలనకు పరిశీలిస్తే ఏకంగా పదింతలు పెంచి సామాన్య మానవునికి విద్యుత్ లైట్లు వేసుకోవాలంటే భయపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. వైఎస్ జగన్ సైకోలమారి రాష్ట్రాన్ని అతలాకుతలం చేసి వ్యతిరేకించిన వారిపై అక్రమ కేసులు బనాయించి పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. ఇలాంటి సైకో జగన్ కు మరో అవకాశం ఇవ్వకుండా వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఆయన ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పరిచే సుధాకర్, భీమినేని ప్రసాద్ నాయుడు, గడ్డం సూరి, కె. రామాంజనేయులు, పి .రవి, పూజారి పోతలయ్య ,చిరంజీవి, అమరనాథ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మహా ధ్యాన యోగేశ్వర ఆరవ వార్షికోత్సవం

**-3రోజులు ఘనంగా నిర్వహిస్తున్న బిజెవిపి పరిరక్షణ సమితి**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** సత్య సాయి జిల్లా పెనుకొండ భోగసముద్రం చెరువు వద్ద కొలువై ఉన్న శ్రీ మహా ధ్యాన యోగేశ్వర మూర్తి యొక్క శివరాత్రి ఉత్సవ కార్యక్రమాలు 6 తేదీ నుండి ఆరవ వార్షికోత్సవం వేడుకలు నిర్వహిస్తున్నట్లు బిజెవిపిఎస్ సిబ్బంది పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ 6వ తేదీ నుండి 8వ తేదీ వరకు 3రోజులపాటు విశేష పూజా కార్యక్రమాలు జరుగును. 2018 లో శివరాత్రి పర్వదినాన మహా ధ్యాన యోగేశ్వర మూర్తికి ప్రాణ ప్రతిష్ట జరిగినది. గత 5 సంవత్సరాలుగా మహాశివరాత్రి కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరుగుతున్నాయి. మొదటి రోజ 6వ తేదీన ఈ సంవత్సరం 2024 శివరాత్రి పూజా కార్యక్రమాలకి అంకురార్పణ 7 తేదీ గణపతి హోమంతో ప్రారంభమై రుద్రాభిషేకం, నవగ్రహ హోమం, మరియు మహా సుదర్శన హోమం తో రెండవ రోజు ముగియను. 8వ తేదీ శుక్రవారం మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఉదయం 6గంటల నుండి స్వామివారికి అభిషేకములు ప్రత్యేక పూజలు నిర్వహించబడును. సాయంత్రం 6గంటల నుండి రాత్రి 10గంటల వరకు విద్యార్థులచే సనాతన సాంస్కృతిక సాంప్రదాయ నృత్య ములు ప్రదర్శింపబడును. రాత్రి 10గంటల నుండి ఉదయం 6 గంటల వరకు అనంతపురం మారుతి నాట్య కళామండలి వారిచే నవరత్న పౌరాణిక నాటకములు ప్రదర్శింపబడును. ఈ కార్యక్రమాలకు భక్తాదులందరూ విశేషంగా తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని భోగ సముద్రం జలవన పరిరక్షణ సమితి (బిజెవిపిఎస్) కోరుతున్నారు. అలాగే ప్రత్యేకంగా ఈ శివరాత్రికి రాత్రి 7గంటల నుండి ఉదయం 5 గంటల వరకు ప్రతి గంటకి ఒకసారి మహాధ్యాన యోగేశ్వరి మూర్తి మీద లేజర్ షో ఏర్పాటు చేయడం జరిగింది. శివునికి ఎదురుగా నంది విగ్రహాన్ని ప్రాణ ప్రతిష్ట చేస్తున్నామని సిబ్బంది పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి భక్తాదులందరూ విచ్చేసి జయప్రదం చేయాలని కోరడమైనది. ఆహ్వానించువారు ప్రెసిడెంట్ పాపా నాయుడు, ట్రెజరర్ రమేష్, సభ్యులు చంద్రమౌళి, భాను, రఘు స్వామి, రాము, యతి రాజు, త్రినాథ్, వినోద్, డీజే విపిఎస్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 9న చలో అమరావతి వికలాంగుల

# మహా గర్జన విజయవంతం చేయండి

**- ధర్మవరం ఇన్చార్జ్ మహాజన సోషలిస్ట్ పార్టీ ఎంఎస్పి భూదప్ప**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఈ నెల తొమ్మిదిన అమరావతిలో చలో అమరావతి వికలాంగుల మహాగర్జన సభను విజయవంతం చేయాలని ధర్మవరం ఇంచార్జ్ మహాజన సోషలిస్ట్ పార్టీ ఎంఎస్పి- ఎస్. బుదప్ప వికలాంగుల అధ్యక్షులు అయ్యప్ప రెడ్డి తెలిపారు. అనంతరం వారు స్థానిక బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ మహా గర్జన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు వారు తెలిపారు. ఈ సభలో మాదిగల సమస్యల పోరాటానికై తీర్మానాలను కూడా నిర్వహిస్తారని తెలిపారు. పోరాట సమితి పోరాటం వలన గతంలో 200 రూపాయలుగా ఉన్న పెన్షన్ 500 రూపాయలు కావడం జరిగిందని తెలిపారు. అందరూ ఐక్యంగా ఉన్నప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయని వారు పిలుపునిచ్చారు. కావున ఈ మహా గర్జనకు వీహెచ్పీఎస్ కార్యకర్త అనుబంధ విభాగాల కార్యకర్తలు, గ్రామ కమిటీలు డివిజన్ నియోజకవర్గ కమిటీలు, జిల్లా రాష్ట్రస్థాయి కమిటీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థి, మహిళ, సాంస్కృతిక ఉద్యోగ, యువజన విభాగాల కార్యకర్తలు, నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడ్ సెట్ కొట్టాల భాష నారాయణమ్మ, ఎమ్మార్పీఎస్ నాయకులు, తాడిమర్రి రామాంజనేయులు, ఎంఎస్పి సజ్జల రామాంజనేయులు, సాకే చెన్నయ్య, పూజారి పెద్దన్న, యాదగిరి, అవినాష్, రామకృష్ణ ,పుల్లన్న, సుబ్బారాయుడు పాల్గొన్నారు.

## నారా లోకేశ్‌కు స్వాగతం పలికిన

# మైనార్టీ యువ నాయకుడు ఉమర్ ఖాన్



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌కు గోరంట్ల పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ మైనార్టీ యువ నాయకుడు ఉమర్ ఖాన్ ఘన స్వాగతం పలికారు. సత్యసాయి జిల్లాలో మడకశిర, హిందూపురం, పెనుకొండ, పుట్టపర్తి, కదిరిలో రెండు రోజులు పాటు శంఖారావం సభలలో పాల్గొనడానికి నారా లోకేశ్ ప్రత్యేక విమానంలో పుట్టపర్తికి విచ్చేయడం జరిగింది. ఆయనకు పుష్పగుచ్చ ఇచ్చి ఉమర్ ఖాన్ స్వాగతం పలకడం జరిగింది.

## ఘనంగా జరిగిన పార్వతీ

# పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవ వేడుకలు

**- ప్రధాన అర్చకులు ద్వారకనాథ్ శర్మ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని చెరువు కట్ట వద్ద గల శ్రీ కాశీ విశాలాక్షి సహిత శ్రీ కాశీ విశ్వనాథ స్వామి వారి దేవస్థానంలో పార్వతీ పరమేశ్వర కళ్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ కైప ద్వారకనాథ శర్మ, ఆలయ యజమానులు, శివదీక్ష మారాధారణ కమిటీ, భక్తాదుల, కల్యాణోత్సవ ఉభయ దాతల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. అనంతరం ద్వారకనాథ్ శర్మ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆలయ యజమానులు భక్తాదుల సహాయ సహకారాలతో ఇటువంటి కళ్యాణోత్సవ వేడుకలు నిర్వహించుట ఎంతో సంతోషించదగ్గ విషయమని వారు తెలిపారు. తొలుత వారి పేరిటన ప్రత్యేక పూజలను నిర్వహించారు. సర్వాలంకార శోభితంగా తీర్చిదిద్దిన ప్రత్యేక వేదికపై జరిగిన కళ్యాణ వేడుకలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వేద మంత్రాలు మంగళ వాయిద్యాలు భక్తకోటి శివనామ స్మరణ మధ్య ఈ కళ్యాణం అత్యంత అద్భుతంగా భక్తజన రంజకంగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవాన్ని తిలకించడానికి జడ్జి గీతావాణి రమేష్ బాబు దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు కూడా నిర్వహించారని వారు తెలిపారు. అనంతరం వందలాదిమందికి అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవ వేడుకలకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రధాన అర్చకులు ద్వారకనాథ్ శర్మ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఎన్నికల నిర్వహణలో అధికారులదే కీలక పాత్ర - ఆర్డిఓ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఎన్నికల నిర్వహణ విజయవంతం పై అధికారులదే కీలకపాత్ర అవుతుందని ఆర్డిఓ, నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్డిఓ సమావేశ భవనంలో నియోజకవర్గంలోని ధర్మవరం రూరల్, అర్బన్, తాడిమర్రి, బత్తలపల్లి, ముదిగుబ్బ మండలాల తహసిల్దార్లకు, నియోజకవర్గ సెక్టార్ ఆఫీసర్లకు, సెక్టార్ పోలీస్ ఆఫీసర్లకు, బిల్ ఓ లకు, సూపర్వైజర్లకు ఎన్నికల విధి విధానాలు, బాధ్యతలు, విధులు, ఈవీఎం, కంప్యూటర్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివి ప్యాడ్ వినియోగాలపై శిక్షణా తరగతులు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఆర్డిఓ, నియోజకవర్గ రిటర్నింగ్ ఆఫీసర్ వెంకట శివరామిరెడ్డి మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో ఎన్నిక అధికారులు, సంబంధిత సిబ్బంది బాధ్యతతో కూడిన విధులు నిర్వర్తిస్తే ఎన్నికలు ప్రశాంతంగా జరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఓటింగ్ పై పరిశీలన పోలింగ్ బూతులలో ఉండాల్సిన సౌకర్యాలు వసతులు తదితర వాటిని వివరించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఈవీఎం యంత్రము, కంప్యూటర్ యూనిట్, బ్యాలెట్ యూనిట్ ల వినియోగాలను తప్పనిసరిగా పూర్తి దశలో తెలుసుకుంటేనే ఎన్నికల నిర్వహణ సజావుగా జరుగుతాయని తెలిపారు. తదుపరి ప్రతి పోలింగ్ బూతులు వద్ద వసతుల ఏర్పాటు, రాంపోలు, ప్రతి చోట ఉండే విధంగా, టాయిలెట్లు, వెలుతురు వ్యవస్థ, తప్పనిసరిగా ఉండేటట్లు అధికారులు చూసుకోవాలని తెలిపారు. పై తెలుపనివి లేనియెడల ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు తహశీల్దార్ కు, కమిషనర్ కు వెనువెంటనే సమాచారమిచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలని తెలిపారు. పోలింగ్ రోజున ఇబ్బందులు ఎదురైతే అప్పటికప్పుడే సమస్యలు పరిష్కరించుకునే దిశలో అందరూ సిద్ధంగా ఉండాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, వసతులు, పోలీస్ సిబ్బందికి, కంపార్ట్మెంట్ల ఏర్పాటు, పోలింగ్ ఏజెంటు కూర్చుని వ్యవస్థ తప్పనిసరిగా పరిశీలించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల అధికారుల యొక్క నియమ, నిబంధనలు తప్పకుండా పాటించాలని తెలిపారు. ఎక్కడ ఇటువంటి పొరపాట్లకు తావు ఇవ్వరాదని, సజావుగా అందరి సహాయ సహకారాలతో ఎన్నికలు నిర్వహించాలని వారు సూచించా మనీ తెలిపారు. నాది ఎన్నికల నిర్వహణ శిక్షణ తరగతులను శ్రద్ధను ఘనపరిచి, ఎన్నికల నిర్వహణ విజయవంతం అయ్యేలా ప్రతి ఒక్కరు బాధ్యతతో కూడిన విధులను నిర్వర్తించాలని మరోసారి వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రామ్కుమార్, అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, ధర్మవరం తాసిల్దార్ రమేష్, నియోజకవర్గ తహశీల్దారు నజుమాబాను, సరస్వతి, శివ శంకర నాయక్, 16మంది సెక్టార్ ఆఫీసర్లు, 16 మంది సెక్టార్ పోలీస్ ఆఫీసర్లు, 18 మంది సూపర్వైజర్లు, 153 మంది బిఎల్వోలు పాల్గొన్నారు.





# అనంతపురం మెడికల్ కళాశాల స్నాతకోత్సవ దృశ్యాలు












# గ్రామాల్లో మంత్రి ఉషశ్రీచరణ్ ఆత్మీయ పలకరింపు

**-బ్రహ్మరథం పట్టిన కాలనీవాసులు**

**-రోజు రోజుకు మంత్రికి పెరుగుతున్న ప్రజాదరణ**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుగొండ మేజర్ పంచాయతీలో కుమ్మరిదొడ్డి, తోటగిరి కాలనీలో బుధవారం ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ఉషశ్రీ చరణ్ ఆత్మీయ పలకరింపు చేపట్టారు. కాలనీలో ప్రజలు జననీరాజనం హారతులతో మహిళలు ఆమెను ఆశీర్వదిస్తున్నారు. నీరాజనం మధ్య ఇంటింట ప్రచారం చేపట్టారు. మున్సిపల్ చైర్మన్ ఉమర్ ఫరూక్, గణప్ప, సద్దాంఆధ్వర్యంలో ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి ఉషశ్రీ చరణ్ పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు గతంలో ఎప్పుడు లేని విధంగా వార్డు నందు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారం నిర్వహించారు. ప్రజల ఇంటి దగ్గరికి వెళ్లి ప్రజలతో మమేకమై జగన్ అన్న ప్రవేశ పెట్టిన పథకాలను వివరిస్తూ ఈ పథకాలు ఇలాగే కొనసాగాలి అంటే ఫ్యాను గుర్తుకు ఓటు వేసి జగన్ అన్నను గెలిపించుకోవాలని అన్నారు. మీ ఇంటికి సంక్షేమ పథకాలు అందింటేనే జగనన్నకు ఓటు వేయాలని ఆమె స్వయంగా ప్రజల వద్దకు వెళ్లి అడుగుతున్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా అభివృద్ధి చేసి మీకు సంక్షేమ పథకాలు వచ్చి ఉంటే ఓటు వేయమని .అడిగే ధైర్యం ఒక జగన్మోహన్ రెడ్డికే ఉందన్నారు.గతంలో ప్రభుత్వ పథకాల కొనసాగాలంటే మరల జగన్ ముఖ్యమంత్రి చేయాలని ఆమె ప్రజలను కోరారు. ప్రతి ఒక్కరిని ప్రతి ఇంటి దగ్గరికి వెళ్లి సంక్షేమ పథకాల గురించి స్వయానా ఆమె అడిగి తెలుసుకుంటున్నారు. ప్రతి ఒక్కరు మాకు సంక్షేమ పథకాలు అందాయని మంత్రి ఇంటింటి దగ్గరకు వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అడగగా కచ్చితంగా ఓటు వేసి గెలిపిస్తామని చిరు వ్యాపారులు హోటల్ యజమానులు జగన్మోహన్ రెడ్డికి ఓటు తప్పకుండా వేస్తామని స్వయానా మంత్రికే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫరూక్, వైస్ చైర్మన్ సునిల్, కౌన్సిలర్ పుష్పం సుధాకర్ రెడ్డి, బాబు, రాజా, కాలేశ్వర్ కృష్ణారెడ్డి, శ్యాము, ఇస్లాపురం సింగిల్ విండో అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, కౌన్సిలర్ రఘునాథ్ రెడ్డి, తయుబ్, బాబు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిమ్మమ్మ మర్రిమాను జాతరకు స్పెషల్ బస్సులు



కదిరి, మేజర్ న్యూస్ : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా నంబులపూలకుంట మండలం గూటిబైలు గ్రామం వద్ద జరుగు తిమ్మమ్మమర్రిమాను జాతరకు కదిరి డిపో నుండి స్పెషల్ బస్సులు నడపను న్నట్టు కదిరి డిపో మేనే జరు మైనుద్దీన్ తెలిపారు. 8న శు క్ర వారం జరుగు జాగర ణకు, 9 న శనివారం నాడు జరుగు మొ క్కుబడులు, పూజలకు కదిరి డిపో నుండి ప్రత్యేక బస్సులను నదూపుతున్నట్లు తెలిపారు. కదిరి బస్టాం డు నుండి ప్రతి 30 నిమిషాలకు ఒక్క బస్సు చొప్పున 10 బస్సులను గాండ్ల పెంట, రెక్కమాను మీదుగా నడుపును న్నారు. కదిరి బస్టాండు నందు, జీవిమాను సర్కిల్ వద్ద, రెక్క మాను వద్ద, కొక్కంటి క్రాస్ వద్ద ప్రత్యేక శిబి రాలు వేసి, ప్రయా ణికులకు వసతి కల్పిం చనున్నాము. చిత్తూరు జిల్లా నుండి వచ్చే భక్తాదుల సౌకర్యా ర్థము మొలకలచెరువు నుండి కొక్కంటి క్రాస్ ద్వార 3 స్పెషల్ బస్సులు నడపను న్నాము. బస్టాండు నందు క్యాంప్ ఇన్ చార్జుగా అసిస్టెంట్ మేనేజరు హరితను, మర్రిమాను వద్ద ఎడిసి బి.ఉత్తన్నను, కొక్కంటి క్రాస్ వద్ద క్యాంప్ ఇన్-చార్జులుగా నియ మించనున్నాము.కావున భక్తాదులు ఈ స్పెష ల బస్సుల సేవలను వినియోగించుకోవాలని డిపోమేనేజరు మైనుద్దీన్ కోరారు.

# ఉపాధి హామీపై సమీక్షా సమావేశం



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధ వారం ఎంపిడిఓ రాణీమ్మ, ఏపివో మంజుల నేతృత్వంలో ఉపాధి హామీ సిబ్బంది తో సమీక్షా సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిథిగా కదిరి క్లస్టర్ ఎపిడి రమేష్ బాబు విచ్చేశారు. ఇచ్చిన లక్ష్యం మేరకు కూలీ లకు పనులు కల్పించా లని, ప్రతి గ్రామంలో ఉపాధి పనుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రైతులకు పండ్లతోట పంపకం కొరకు ధరఖా స్తులు స్వీకరిం చాలని తెలిపారు. సమావే శంలో ఎపిడీ అసిస్టెంట్ రవీంద్ర రెడ్డి, డైరెక్టర్ శారద, ఈసి బాలు నాయక్, ప్లాంటేషన్ సూపర్ వైజర్ రవి కుమార్, టి.ఏ గంగాధర్, జహీర్, అనసూయ, హిమా కర్, కంప్యూటర్ ఆపరేటర్ విరారెడ్డి, జయచంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొ న్నారు.

# వైద్యులు నేర్చుకునే తొలి మెట్టు రోగి

**- మైత్రి భావనతో సేవలు అందించండి**

**- వైద్య వృత్తి ప్రత్యేకమైనది**

**- డాక్టర్ వైయస్సార్ హెల్త్ యూనివర్సిటీ విసి డాక్టర్ కే బాబ్జి**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : రోగులనుంచే వైద్యులు తొలిమెట్టుగా నేర్చుకునేందుకు అవకాశం ఉంటుందని డాక్టర్ వైయస్సార్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ కే బాబ్జి తెలిపారు. అనంతపురం నగర శివారులోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రాంగణంలో బుధవారం రాత్రి ప్రభుత్వ మెడికల్ కళాశాల స్నాతకోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 2018 మెడిసిన్ పూర్తిచేసిన ప్రభుత్వ మెడికల్ కళాశాల 19వ బ్యాచ్కు చెందిన వైద్యులకు పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ వైయస్సార్ హెల్త్ యూని వర్సిటీ విసి డాక్టర్ కే బాబ్జి, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాణిక్యరావు, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు, డాక్టర్ కే ఎల్ సుబ్రహ్మణ్యం, డాక్టర్ నవీన్ కుమార్, డాక్టర్ షారోన్ సోనియా, డాక్టర్ శంషాద్ బేగం లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో వైద్యుల బాధ్యత అత్యంత కీలకమని తెలియజేశారు. కోవిడ్ లాంటి విపత్కర సమయంలో వ్యవహరించాల్సిన తీరు గురించి ఒక గొప్ప విధానాన్ని నేర్చుకోవాల్సి వచ్చిందని తెలిపారు. సమాజంలో ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ఎలా ఎదుర్కోవాలో నేర్చుకునేందుకు ఓ మంచి అవకాశం దక్కిందని వారు తెలిపారు. ప్రస్తుత సమాజంలో ఎన్నో అవకాశాలు రోగుల ద్వారా మనకు లభిస్తున్నాయని అంశాన్ని గుర్తించి వారితో స్నేహపూర్వకంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతో ఉందని తెలిపారు. నేటి సమాజంలో వైద్యుల పాత్ర అత్యంత కీలకమని కొనియాడుతూ సమాజంలో వ్యవహరించే తీరు గురించి వివరించారు. ఈ సందర్భంగా వారి చేతుల మీదుగా వందమందికి డిగ్రీ పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో 2018 మెడిసిన్ విద్యార్థుల అధ్యక్షుడు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# యువ నేతను స్వాగతించిన అభ్యర్థి సునీల్



మడకశిర మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లాలో జరుగునున్న శంఖారావ సభలలో పాల్గొనడానికి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి , యువనేత నారా లోకేష్ బుధవారం సత్యసా యి జిల్లా కేంద్రం కు విమాన మార్గం ద్వారా చేరుకున్నారు. ఈ సందర్భంగా మడకశిర నియోజక వర్గ ఉమ్మడి పార్టీల అభ్యర్థి డాక్టరు సునిల్ కుమార్ యువనేత నారా లోకేష్ కు విమానాశ్రయం వద్ద సాదరంగా, మర్యాదపూ ర్వకంగాపుష్పగుచ్ఛంఅందించి స్వాగతించారు. ఈ సందర్భంగా మడకశిరలో నిర్వహించే సభకు సంబంధించి ఏర్పాట్ల విషయం పై నారా లోకేష్ అభ్యర్థి సునిల్ తో ఆరా తీసారు. ఈయన వెంట ఉమ్మడి పార్టీలకు చెందిన శ్రేణులు వున్నారు.

# నిశ్చితార్థానికి హాజరైన జేసీ అస్మిత్ రెడ్డి



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడపత్రి పట్టణంలోని 30 వ వార్డుటిడిపి కౌన్సిలర్ కొత్తపల్లి మల్లికార్జున చెల్లెలు నిశ్చితార్థం తన నివాసం నందు బుధవారం జరిపారు. ఈ కార్యక్రమానికి తెలుగు దేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జేసీ అస్మిత్ రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

# లోకేష్ హాజరవుతున్న శంఖారావం బహిరంగ సభకు తరలిరండి

## - తెలుగుదేశం పార్టీ నాయకులు

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : హిందూపురంలో జరగనున్న శంఖారావం బహిరంగ సభకు హిందూపురం నియోజకవర్గానికి చెందిన టిడిపి నేతలు, కార్యకర్తలు యూనిట్ ఇన్చార్జిలు, క్లస్టర్ ఇన్చార్జులు, మండల కన్వీనర్లు, మహిళలు, యువత అభిమానులు భారీ ఎత్తున తరలిరావాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అంజనప్ప, బాలాజీ, బేకరీ గంగాధర్, అశ్వతప్ప, శ్రీదేవి, లక్ష్మి దేవి, రాము పిలుపునిచ్చారు. బుధవారం కోడూరు లో జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ హిందూపురం కు వెళుతున్న సందర్భంగా మండలం లోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వచ్చి స్వాగతం పలికారు. శంఖారావం కార్యక్రమానికి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హాజరుకానున్న నేపథ్యంలో బహిరంగ సభను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ తరలి రావాలని నాయకులు పిలుపునిచ్చారు.



# భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం - ఆర్ జె రత్నాకర్

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి సన్నిధి ప్రశాంతి నిలయంకు విచ్చేసే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పనకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు శ్రీ సత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జె రత్నాకర్ పేర్కొన్నారు. బుధవారం సాయి సన్నిధికి విచ్చేసే వృద్ధులు, వికలాంగుల సౌకర్యార్థం 12 సీట్లు గల ప్రత్యేక వాహనాన్ని ఆయన ప్రారంభించారు. గణేష్ గేటు వద్ద జరిగిన కార్యక్రమంలో పూజలు నిర్వహించి నూతన వాహనం ప్రారంభించారు. కిలోమీటర్ల పరిధిలో విస్తరించిన ఆశ్రమంలో గతంలో వృద్ధులు ఇబ్బంది పడేవారు. ఉచిత వాహన సౌకర్యం ఏర్పాటు చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. భక్తులు వృద్ధులు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని సత్య సాయి మేనేజింగ్ ట్రస్టు సభ్యులు కోరారు.



# 9న వికలాంగుల మహా గర్జనకు తరలిరండి

## - ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ చైర్మన్ బిసిఆర్ దాస్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: వికలాంగుల సమస్యలపై ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 9న చలో విజయవాడలో జరిగే వికలాంగుల మహా గర్జనకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వికలాంగులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ చైర్మన్ , జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బీసీఆర్ దాస్ బుధవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. వికలాంగుల 21 న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వాలు వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

# మీ'ఓటు'తో 'అన్న'ను గెలిపించండి

**– కందికుంట యశోదాదేవి – 24వార్డులో ఇంటింటా ప్రచారం.. వార్డు ప్రజల నుండి అనూహ్యస్పందన**



**కదిరి, మేజర్‌న్యూస్ :** కదిరి నియోజకవర్గంలో 20 ఏళ్లుగా రాజకీయాలలో కొనసాగుతున్న ఏకైక నేత కందికుంట వెంకటప్రసాద్ అని, మీరంతా ముద్దుగా పిలుచుకొనే 'అన్న' (కందికుంట వెంకటప్రసాద్) రానున్న ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి.. మీ ప్రేమాభిమానాలను చాటి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కందికుంట యశోదాదేవి కోరారు. బుధవారం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 24వ వార్డులో కందికుంట యశోదాదేవి 11వ రోజు ఇంటింటా ప్రచారం కొనసాగించారు. వార్డులో ఇంటింటికి వెళ్లి త్వరలో జరిగే ఎన్నికలలో తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లతో పేర్కొన్నారు. అలాగే తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలతో ప్రతి కుటుంబం అభివృద్ధి సాధ్యమని, ఈ హామీలు మహిళల సంక్షేమానికి తలమానికమని తెలిపారు. గడప గడపకు వెళ్తున్న కందికుంట యశోదాదేవికి వార్డు ప్రజల నుంచిఅనూహ్య మద్దతు లభించింది. ప్రజలను ప్రేమాభిమానాలతో పలుకరించి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరగా.. అదే రీతిలో ఓటర్ల నుంచి స్పందన వస్తోందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, కదిరి నియోజకవర్గం అభివృద్ధి కావాలన్నా తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, వచ్చే ఎన్నికలలో తెదేపాను గెలిపించాలనికోరారు. కదిరి పట్టణంలో గత తెదేపా ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్దేనని, ఈ వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి ఎక్కడా కనిపించదన్నారు. కందికుంట వెంకటప్రసాద్ ఎమ్మెల్యేగా గెలిపిస్తే కదిరి పట్టణ అభివృద్ధితో పాటు నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజలకు సంక్షేమ పథకాలు, యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అల్పా ముస్తఫా, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, నాయకులు రొద్దం బషీర్, భాస్కర, షేక్ బాబ్‌జాన్, సీపీ ఫారుక్, సలాంబీడి ఇస్మాయిల్, ఖాదర్‌బాషా, బాబాఅలీ, ఖబీర్, దాదా పీర్, కటిక ఖాదర్‌బాషా, నాసిర్, ఐటిడిపి జె.ఎస్. మన్సూర్, అమీన్, ఆరీఫ్, అహ్మద్‌వలీ, కాటం మనోజ్, రాఘవ, శీనా, మహిళా నాయకురాలు పర్వీన్‌భాను, గంగరత్నమ్మ, ఉమాదేవి, నాయకులు పాల్గొన్నారు.

# ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులకు న్యాయం చేయాలి




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రోడ్డు నిర్మాణంతో ఇళ్లు కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయం చేయాలని ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో అనంతపురం ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఓ నల్లప్ప, పండ్ల తోటల రైతు సంఘం జిల్లా కార్యదర్శి శివారెడ్డి, రైతు సంఘం సంఘం జిల్లా నాయకులు ఆర్ కుల్లాయప్ప ,మండల నాయకులు సంజీవరెడ్డి ,వెంకట్ కొండ షరీఫ్, లక్ష్మీనారాయణ ,షామీర్ ,ముచ్చుకోట గోపాల్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 544 డి రోడ్డు పాములరాయి నుండి గుంటూరు వరకు 417 కిలోమీటర్లులో భాగంగా భోగసముద్రం వరకు 69 కిలోమీటర్లు రెండు భాగాలుగా టెండర్లు వేశారన్నారు. 65 ఎకరాల భూమి 500 ఇండ్లు 14 గ్రామాలలో రోడ్డు ఇరువైపులా పోతున్నాయన్నారు. ఆ భూములకు సంబంధించి అనేక సార్లు చర్చలు జరిపి డబ్బులు వేసి, ఒక సంవత్సరం అయినది పనులు ప్రారంభించారన్నారు. ఆ తరువాత ఇండ్లకు ఎస్టిమేషన్ వేసి, అమౌంట్ నిర్ణయించి, సంవత్సరము అవుతున్నా, ఇంతవరకు చాలా మందికి అకౌంట్లలో డబ్బులు వేయలేదన్నారు. ముందుగా నిర్వాసితులకు ప్రభుత్వం ప్రత్యాయ్నం ఏర్పాటు చేయాలన్నారు. ఇంటిపట్టాలు జగనన్న గృహవసతి క్రింద ఇండ్లు కట్టించాలన్నారు ప్రభుత్వ ఆ దిశగా పనిచేయడం లేదన్నారు. ఏమైనా సమస్యలు వుంటే పరిష్కరించి, వెంటనే డబ్బులు వారి అకౌంట్లలో వేయాలన్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు నిర్వాసితులకు కల్పించేతవరకు 6 నెలల కాలం సమయం ఇచ్చి, పనులను ప్రారంభించాలన్నారు. లేకున్నా పనులు అడ్డుకుంటామని.వెంటనే నిర్వాసితుల అకౌంట్లలో డబ్బులు వేయాలని డిమాండ్ చేశారు.

# చుక్కల భూముల సమస్యలు పరిష్కరించాలి : సిపిఐ



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న సాగు భూములను, నివాసముంటున్న స్థలాలను చుక్కల భూములుగా నమోదు చేయడంతో క్రయ విక్రయాలకు వీలు లేక త్రిశంకు స్వర్గంలో పడ్డాయన్నారు. వ్యవసాయం గిట్టుబాటు కాకపోవడం రైతులు తమ అవసరాల నిమిత్తం సంబంధిత భూములను విక్రయించాలన్న అవకాశం లేకపోవడంతో పలు ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే చుక్కల భూముల సమస్యను పరిష్కరించాలంటూ ధర్మవరం నియోజక వర్గ సిపిఐ కార్యదర్శి మధు డిమాండ్ చేశారు. చుక్కల భూముల సమస్యలు పరిష్కరించాలంటూ బుధవారం సిపిఐ నాయకుల ఆధ్వర్యం లో జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి, స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎక్కడా లేని విధంగా మండలంలో వేలాది ఎకరాల భూములు చుక్కల భూములుగా నమోదు చేశారన్నారు. తద్వారా ఆ భూములు క్రయవి క్రయాలు చేపట్టడానికి వీలులేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. భూముల రిజిస్ట్రేషన్ ఆటంకంగా మారడంతో ఈ పరిస్థితి నెలకొందన్నారు. వ్యవసాయ భూములతో పాటు పట్టణ శివారులోని నివాస స్థలాలను సైతం చుక్కల భూముల జాబితాలో చేర్చడంతో ఇళ్లను స్థలాలను విక్రయించుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. రిజిస్టర్ కాకపోవడంతో భూములను తనకా పెట్టడానికి సైతం వీలులేని పరిస్థితి నెలకొని ఉంది అన్నారు, పిల్లల చదువులు, వివాహాలు, పిల్లలకు ఉపాధి కల్పించ డానికి ఏర్పాటు చేయాలనుకున్న వ్యాపారాలకు వీలు లేకుండా పోయిందన్నారు. భూములు, స్థలాలు అమ్ముకోలేని పరిస్థితిలో అప్పుల పాలవుతున్నారన్నారు. రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న చుక్కల భూముల సమస్యను సత్వరమే పరిష్కరించాలని, లేని పక్షంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. అనంతరం తాసిల్దార్ సరస్వతికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయప్ప, సిపిఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు, కేశవ, ఉత్తమ నాయుడు, మోహన్, దాబా కృష్ణ, అమర్నాథ్ చౌదరి, చిన్నప్ప ,కృష్ణయ్య, లింగప్ప, వేంగముని తదితరులు పాల్గొన్నారు.

## హరిజన హాస్టల్ స్థలాన్ని పరిరక్షించాలని

# 11న కలెక్టరేట్ ఎదుట వంటావార్పు

**– విజయవంతం చేయాలని దళిత సంఘాల పిలుపు**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఉరవకొండ పట్టణంలోని హరిజన హాస్టల్ స్థలాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 11న అనంతపురం కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున వంట వార్పు నిర్వహిస్తున్నట్లు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు. బుధవారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట కరపత్రాలను నాయకులు విడుదల చేశారు. వారు మాట్లాడుతూ ఉరవకొండ పట్టణ కేంద్రంలో ఉండే హరిజన హాస్టల్ స్థలాన్ని పరిరక్షించి, వెబ్ లైన్లో హరిజన హాస్టల్ సేవా సంఘం పేరును ఆన్లైన్లో పొందుపరచాలన్నారు. ఎస్సీల సంక్షేమము అభివృద్ధి కోసం ఆ స్థలాన్ని కేటాయించి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనము నిర్మించాలని గత ఆరు సంవత్సరాల నుంచి పోరాటం చేయడం జరుగుతుందన్నారు. దీనిపై పోరాటం మరింత ఉధృతం చేసేందుకు కలెక్టరేట్ ఎదుట వంటా వార్పు చేపడుతున్నామని తెలిపారు. జిల్లా నలమూల నుండి దళిత ,గిరిజన ప్రజా మహిళ విద్యార్థి సంఘాల నాయకులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నెరిమెట్ల.యల్లన్న,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కేపీ.నారాయణస్వామి, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు ఓ .నల్లప్ప, శంకర్, ఎస్సీ ఎస్టీ ఫోరం మీనుగ రామాంజనేయులు, అప్ప కమిటీ అధ్యక్షులు బంగి ఓబుళపతి, నగేష్, సుదర్శన్ ఎంఎస్ఎఫ్ నాయకులు, రామాంజనేయులు, నారాయణస్వామి, వంశీకృష్ణ, ఎస్సీ ఎస్టీ ఫోరమ్ నాయకులు, నర్సింలు యువసేన నాయకులు ఎంఆర్పీఎస్, చంద్ర, సీనా, చెన్నకేశవులు, ఎమ్మార్పీఎస్ నాయకులుతోపుదుర్తి ప్రకాష్, బళ్లారి ఏరిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలి

**– డీఈఓకు ఏపీటీఎఫ్ నాయకుల విజ్ఞప్తి**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల విధుల నుండి 55 సంవత్సరాలు నిండిన ఉపాధ్యాయులకు, గర్భిణీ, బాలింత ఉపాధ్యాయునీలకు.. విభిన్న ప్రతిభావంతులైన ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని ఏపీటీఎఫ్ నాయకులు డిఈవో బి. వరలక్ష్మికి బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి నరసింహులు మాట్లాడుతూ వచ్చే మార్చి, ఏప్రిల్ నెలల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పార్లమెంటు, శాసనసభ సార్వత్రిక ఎన్నికలు నిర్వహించబోతున్న నేపథ్యంలో ఎన్నికల విధులు నిర్వర్తించడంలో ఉపాధ్యాయులు బాధ్యతగా ఉండుటయే కాక ప్రతిభావంతంగా నిర్వర్తించడంలో సందేహం లేదు.. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో 55 సంవత్సరాలు పూర్తిచేసుకున్న ఉపాధ్యాయులు, చంటిబిడ్డలకు ఫీడింగ్ చేసే ఉపాధ్యాయనీలు, ప్రెగ్నెంట్ ఉపాధ్యాయనీలు, విభిన్న ప్రతిభావంతులైన (దివ్యాంగ) ఉపాధ్యాయ, ఉపాధ్యాయనీలు, తీవ్ర అనారోగ్యానికి గురైన (ఓపెన్ హార్ట్ సర్జరీ, పెరలాసిస్, కాన్సర్ వగైరా...) ఉపాధ్యాయులకు ఎన్నికల విధులు నిర్వర్తించడం వ్యవప్రయాసలతో కూడి ఎంతో కష్టంగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి సిరాజుద్దీన్ పాల్గొన్నారు.

# బిసి డిక్లరేషన్ ప్రకటించడంపై చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: గుంటూరులోని నాగార్జున యూనివర్సిటీలో నిర్వహించిన జయహో బీసీలో టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బీసీ డిక్లరేషన్ ప్రకటించడంపై ఆత్మకూరు మండల కేంద్రంలో టిడిపి నాయకులు బుధవారం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆత్మకూరు టిడిపి మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు మాట్లాడుతూ బీసీలకు లబ్ధి చేకూరే విధంగా 50 సంవత్సరాలకి రూ. 4000 పెన్షన్ ప్రకటించడం జరిగింది అన్నారు. చంద్రన్న భీమా 10 లక్షలకు పెంచడం,పెళ్లి కానుక లక్ష రూపాయలకు పెంపు, చట్టబద్ధంగా కుల గణన, శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు,ప్రత్యేక బిసి రక్షణ చట్టం,ఎంతమంది పిల్లలు ఉన్న స్థానిక సంస్థలలో పోటీ చేసే అవకాశం కల్పిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ కన్వీనర్ మనోరంజని, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు వెంకటనారాయణ ,రాప్తాడు నియోజకవర్గం బిసి సెల్ ఉపాధ్యక్షుడు బెస్త తిమ్మరాయుడు ,తిక్క స్వామి, గ్రామ కమిటీ అధ్యక్షుడు బొమ్మయ్య, నారాయణ, రాము ,అక్కలన్న, దాసు కార్తీక్ ,పూల పత్తి అనీలు చిరంజీవి, మహిళా విభాగం లక్ష్మీదేవి, అమ్మ చెన్నమ్మ మైనార్టీ బాబా మల్లన్న ,ఉష జగదీష్, గాలి నరసింహులు, కుర్లపల్లి ఈశ్వరయ్య, హరి , ఆ దెప్ప, సుధాకర్ ,చిట్టమ్మ, కాయగూర లక్ష్మీదేవి, మనోహర, పోతన్న, గుజ్జాల వెంకటేశు, ముట్టాల ,నరసింహులు, చంద్ర, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం సమిష్టిగా కృషి చేద్దాం

## – కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి అమలినేని సురేంద్రబాబు పిలుపు..



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ ని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి కార్యకర్త సైనికుల సమిష్టిగా కృషిచేసి తెలుగుదేశం పార్టీని గెలిపించి అధికారంలోకి తీసుకు వద్దామని కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపుని చ్చారు. బుధవారం కళ్యాణదుర్గం పట్టణం లోని అంలినేని సురేంద్రబాబు క్యాంపు కార్యాలయంలో ప్రజా వేదిక సందర్భంగా పార్టీ విస్తృతస్థాయి సమావేశం కార్యక్రమంలో భాగంగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కళ్యాణదుర్గం మండలం టిడిపి మండల కన్వీనర్ గొల్ల వెంకటేశులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సురేంద్ర బాబు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి ప్రజా శ్రేయస్సుకు విజన్ ఉన్న ఏకైక వ్యక్తి చంద్ర బాబు నాయుడు అని చంద్రబాబు సారథ్యంలో టిడిపి జనసేన కూటమితోనే రాష్ట్ర అభివృద్ధికి సాధ్యపడుతుందని ఎందుకోసం మనమందరం కలిసికట్టుగా సమిష్టిగా కృషిచేసి ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేసి గెలిపించుకుందామని ఈ సందర్భం గా సురేంద్రబాబు పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో అమలనేని సురేంద్రబాబుతో పాటు పార్టీ సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, పాపం పల్లి రామాంజనేయులు, డీకే రామాంజ నేయులు, గొల్ల వెంకటేశులు, శ్రీనివాసరెడ్డి, ఓబుల రాజు, కొల్లాపూర్ అప్ప, మల్లేపల్లి నారాయణ, వెంకటేశులు, మల్లికార్జున స్వామి, వివిధ గ్రామాల పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధికార ప్రతినిధిగా రవి కృపా రామానాయుడు

## – కాంగ్రెస్ కూటమి గెలుపు లక్ష్యంగా పని చేస్తాం

ఉరవకొండ, మేజర్ న్యూస్ : రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కమిటీలో ఉరవకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ పొడుపాటి రామానాయుడుకు చోటు దక్కింది. బుధవారం పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలో అధికార ప్రతినిధిగా అవకాశం కల్పించిన రాష్ట్ర వ్యవహారాల బాధ్యులు మాణికంఠాకూర్, పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు ఎన్. రఘు వీరారెడ్డి, మాజీ పిసిసి అధ్యక్షులు శైలజానాథ్, డిసిసి అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాప్ రెడ్డికి రామానాయుడు ధన్యవాదములు తెలిపారు. రాష్ట్ర కమిటీలో పనిచేసేందుకు అవకాశం కల్పించినందుకు కాంగ్రెస్ పెద్దలు మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లకు రుణపడి ఉంటానని చెప్పారు. కేంద్రంలో కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వస్తుందని, రానున్న సాధారణ ఎన్నికల్లో అధికార వైకాపా, ప్రతిపక్ష తెదేపా లను దీటుగా ఎదుర్కొంటామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి ప్రోత్సాహంతో 2018 లో కాంగ్రెస్ పార్టీలో తన ప్రస్థానాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా, 2019 సార్వత్రిక ఎన్నిక ల్లో ఉరవకొండ నియోజకవర్గం



అభ్యర్థిగా బరిలో నిలిచినట్లు చెప్పారు. 2020లో డిసిసి ఉపాధ్యక్షులుగా, 2023లో కళ్యాణదుర్గానికి పార్టీ అబ్జర్వర్‌గా విశేష సేవలు అందించినట్లు గుర్తు చేశారు. తన సేవలను గుర్తించి రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి గా సేవలందించే అవకాశం తనకు కల్పించినందుకు కాంగ్రెస్ పార్టీ పెద్దలకు, నాయకులు కార్యకర్తలకు రుణపడి ఉంటానన్నారు. త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ కూటమి అభ్యర్థుల గెలుపుకు పార్టీ శ్రేణులతో కలిసి శక్తి వంచన లేకుండా పనిచేస్తానని రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పోసా రాము, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి రేగాటి చెన్నప్ప, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి అబ్బాస్, డిసిసి కార్యదర్శి సోనియా శీనా, వజ్రకరూరు, విడపనకల్, కూడేరు పార్టీ మండల కన్వీనర్లు పందికుంట శ్రీకాంత్ వర్మ, చెట్ల రాముడు, నారాయణ స్వామి యాదవ్, నాయకులు హిదయత్ ఖాన్, డి. రవి, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



# డబుల్ ఓట్లను తొలగించండి

## – బిజెపి నాయకులు

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని ధర్మవరంలో బత్తలపల్లిలో పలు డబుల్ ఓట్లను వెనివెంటనే తొలగించి న్యాయం చేయాలని కోరుతూ ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డికి బిజెపి నాయకులు రాప్తాడు రాము, నబి రసూల్, నారాయణస్వామి యాదవ్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలు పర్యాయాలుగా నియోజకవర్గంలో ఓట్ల విషయంలో జరుగుతున్న అవకతవతలు గూర్చి ఫిర్యాదు చేయడం జరిగిందని, కానీ ఇంతవరకు తగిన న్యాయం జరగలేదని వారు తెలిపారు. ఇప్పటికైనా ఆర్డీవో ఎన్నికల నమోదు, బదిలీలు, తొలగింపులు లాంటి విషయంలో వెనివెంటనే విచారణ గావించి తగిన న్యాయం చేయాలని వారు కోరారు. స్పందించిన ఆర్డీవో మాట్లాడుతూ వ్యాప్తంగా విచారణ చేపట్టి అర్హత గల వారందరికీ కూడా ఓటు హక్కు పొందేలా, ఒకరికి ఒక ఓటు మాత్రం ఉండేలా తగిన చర్యలు చేపడతానని వారు తెలిపారు.

# వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



అనంతపురం, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో కీర్తిశేషులు మాజీ భోగేశ్వర టెంపుల్ చైర్మన్ కుమారుడు సాయి అభిషేక్ వధూవరులను బుధవారం ఎమ్మెల్యే వై వెంకటరామిరెడ్డి ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కొన్ని అనివార్య కారణాల వల్ల పెళ్లికి రానందున బుధవారం వచ్చి శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్రిమల చెన్నకేశవరెడ్డి, కొండాపురం సునీల్ రెడ్డి, ఎంపీపీ మురళీమోహన్ రెడ్డి, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడపత్రి పట్టణంలోని 17వ వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు బాలగుల్లప్ప ప్రమాదవశాత్తు కింద పడి హాస్పిటల్ నందు చికిత్స పొందిన అనంతరం ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి బుధవారం నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం 20వేలు రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.

